## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ؕ
فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ
وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَالَّذِيْنَ
هُمْ بِاٰيٰتِنَا يُؤْمِنُوْنَ (اعراف:157)

**అనువాదం: నా అనుగ్రహము ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).**

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

*Weekly* **BADAR**
**Qadian**

సంపుటి: **8**
సంచిక : **32**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**10 ఆగష్టు 2023 క్రీ, శ. 22 మొహర్రం 1445 హి,ఖ.**
**10 జహూర్ 1402 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తయారు చేసిన సమాజాన్ని చూసినచో అట్టి సమాజం ఎల్లప్పుడు అల్లాహ్ కొరకు సిద్ధముగా ఉన్నట్లుగా కనిపిస్తుంది. వారి వ్యవహారిక జీవితాన్ని చూసినచో వారికి ఎవరు కూడ సాటి రారు.

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవశక్తి ఎంతగొప్ప స్థాయికి చేరుకున్నదనగా ఒకవేళ ప్రవక్తలందరు అలైహిముస్సలాంలకు భిన్నముగా చూసినచో ఏ ఒక్కరిలో కూడ హుజూర్ (స)కు భిన్నముగా నిలబడు స్థోమత లేదను విషయం మనకు తెలుస్తుంది. యూదులు ప్రాపంచిక కుక్కలు. క్రైస్తవులను చూసినచో వారు అల్లాహ్‌తాలా యొక్క ఏకేశ్వరత్వము చెలిమ నుండి చాలా దూరం వెళ్ళిపోయారు. కొందరు హజ్రత్ మరియం (అ)ను పూజిస్తుంటారు. మరికొందరు మసీహ్‌ని దేవుడిగా పూజిస్తుంటారు. ఆపై ప్రాపంచిక ప్రయోజనాలలోనే రాత్రింభవళ్ళు మునిగి తేలుతున్నారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తయారు చేసిన సమాజాన్ని చూసినచో అట్టి సమాజం ఎల్లప్పుడు అల్లాహ్ కొరకు సిద్ధముగా ఉన్నట్లుగా కనిపిస్తుంది. వారి వ్యవహారిక జీవితాన్ని చూసినచో వారికి ఎవరు కూడ సాటి రారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన మరియు సఫలీకృతమైన జీవిత చిత్రమును చూసినచో వారు (స) ఒక కార్యసిద్ధి కోసం అవతరించి, అట్టి కార్యమును పూర్తి చేసుకోని సరిహద్దులను కేటాయించు వారు 5 సంవత్సరాల కాలంలో అన్ని కాగితాలను తయారు చేసుకొని చివరి నివేధిక ఇచ్చినట్లుగా ఇచ్చి వెళ్ళిపోయినట్లుగా వారు (స) ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంను చూసిన కూడ మనకు ఈ విషయమే తెలుస్తుంది. ఆ రోజు నుండి అనగా ఖుమ్ ఫఅన్‌జిర్ అనే పిలుపు వచ్చిన నాటి నుండి ఇజా జాఅ నస్‌రుల్లాహి మరియు అల్ యౌమ అక్‌మల్‌తూ లకుం దీనకుం పిలుపు వినిపించిన రోజు వరకు పరిశీలన దృష్టితో చూడండి! మీకు హుజూర్ (స) గారి అసాధారణమైన విజయాలు స్పష్టముగా కనిపిస్తుంటాయి. ఈ సూక్తుల ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా హుజూర్ (స) ప్రత్యేకించబడిన అవతార పురుషులు. హజ్రత్ మూసా (అ)కు తమ జీవితంలో వారి (అ) అవతరణ లక్ష్యాల దృష్ట్యా లభించవలసిన విజయాలు లభించలేదు. వారు (అ) పవిత్రమైన యురోషలంనుగాని వాగ్దానం చేయబడిన ప్రాంతాన్ని గాని తమ కన్నులతో దర్శించుకొను భాగ్యాన్ని పొందలేక పోయారు. నిజానికి వారు మార్గ మధ్యలోనే మృతి చెందారు. మార్గ మధ్యలో మృతి చెందడానికి గల కారణాన్ని మరియు వాగ్దాన ప్రాంతానికి చేరుకోలేక పోవడానికి గల కారణాలను ఒక అవిశ్వాసుడు ఎలా నమ్మగలడు. ఒక నిజాయితి రహితుడు వినుటకు ఎందుకు సిద్ధముగా ఉండును. ఒకవేళ వారు (అ) అవతార పురుషులే అయినచో వారి కోసం చేసిన వాగ్దానాలు వారి జీవితంలోనే ఎందుకు పూర్తి కాలేదు అని మాత్రమే వారు ప్రశ్నించెదరు. సత్యమేమనగా ప్రవక్తలందరి ప్రవక్తుత్వ లోపాలన్నియు మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారయే కిప్పివేయబడ్డాయి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 458, ప్రచురణ 2018 ఖాదియాన్)

## దైవ ప్రవక్త (స) మొత్తం ప్రపంచానికి భయపడలేదు కాని ఆ మహిళ విషయంలో మాత్రం అల్లాహ్ తాలా హుజూర్ (స)ను మాయం చేసేంతగా భయపడినారా?...

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు బనీ ఇస్రాయిల్ అధ్యాయపు 46వ సూక్తి " వ ఇజా ఖరఅతల్ ఖుర్ఆన జఅల్‌నా బైయినక బ బైయినల్లజీన బిల్ ఆఖిరతి హిజాబన్ మ్మస్‌తూర "ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

ఈ సూక్తికి రెండు అర్థాలు గలవు. (1) నీవు ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేసినప్పుడు నీ మధ్యలో మరియు పరలోకం పట్ల విశ్వాసం లేని వారి మధ్యలో ఒక పరదాను అడ్డుగా వేయడం జరుగుతుంది. నిజానికి ఆ పరదా కూడ స్వయముగా ఎవరికి కనిపించదు. అనగా ఆ పరదా కూడ వారికి కనిపించదు. ఎందుకనగా ఏ మూర్ఖుడైన పరదా అనే పదానికి ఎక్కడ బహ్యామైన పరదాగా భావిస్తాడో అని ఇలా తెల్పడం జరిగింది.

ప్రజలలో కొందరు పరదా అనగా దైవ ప్రవక్త కనిపించకుండా ఉండే పరదా అని భావించారు. ఇందుకు వారు అబూలహబ్ భార్య కథను కూడ లిఖించారు. లహబ్ అధ్యాయము అవతరించినప్పుడు ఫీ జీదిహా హబ్‌లున్ మ్మిమ్ మ్మసద్ అనే సూక్తిని వినగానే ఆమే కోపంతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను బాధించుటకు హుజూర్ (స) వైపు పరుగులు తీసింది. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నీవు నన్ను ఆమే దుష్టత్వంల నుండి కాపాడుము. అప్పుడు అల్లాహ్ తాలా హుజూర్ (స) ముందు పరదాను ఏర్పాటు చేశాడు. ఫలితముగా ఆమే హుజూర్ (స)ను చూడలేక పోయింది. ఇది కేవలం అర్ధం పర్ధం లేని కథ. దైవ ప్రవక్త (స) మొత్తం ప్రపంచానికి భయపడలేదు కాని ఆ మహిళ విషయంలో మాత్రం అల్లాహ్ తాలా హుజూర్ (స)ను మాయం చేసేంతగా భయపడినారా?. ఈ అర్ధం పర్ధం లేని విషయాలను ఏ వివేకవంతుడైన అంగీకరించ గలడా?. ఈ కథనాన్ని ప్రవేశ పెట్టువారు అల్లాహ్ తాలా ఆ పరదాను మస్‌తూర అని నిర్ధారించిన విషయాన్ని కూడ గమనించలేక పోయారు. అనగా ఆ పరదా ఎవరికి కనిపించదు. కాని ఈ ప్రజలు ఈ పరదాను బాహిరంగ పరిచి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మస్‌తూర గా (9వ పేజిలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2409) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ప్రతి ఒక్కరు ఒక పాలకుడు. అతడు తన పాలనను గూర్చి ప్రశ్నించ బడుతాడు. రాజు పాలకుడు కావున అతనిని అతని ప్రజలను గూర్చి ప్రశ్నించబడుతాడు. ప్రతి వ్యక్తి తన కుటుంబాన్ని పాలిస్తుంటాడు. కావున అతనిని అతని కుటుంబంను గూర్చి ప్రశ్నించడం జరుగుతుంది. మహిళలు కూడ తన భర్తల ఇంటి యజమానురాల్లు. కావున వారు కూడ ఆయా కుటుంబ సభ్యులను గూర్చి ప్రశ్నించబడుతారు. పనివారు కూడ తమ యజమానుల సిరి సంపదలను కాపాడు బాధ్యల కల్గినవారు. కావున వారిని కూడ ఆయా సిరిసంపదలను గూర్చి ప్రశ్నించడం జరుగుతుంది. (హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి) ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేను ఫలాన వ్యక్తులను గూర్చి కూడ విన్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కుమారులు తన తండ్రి సంపదను కాపాడు బాధ్యతను కల్గియుంటారు. కావున తండ్రి సంపదను గూర్చి కుమారులు ప్రశ్నించబడుతారు. కావున మీలో ప్రతి ఒక్కరు బాధ్యత గలవారు. అందువలన మీరు మీ మీ బాధ్యతల విషయంలో ప్రశ్నించ బడుతారు. (సహి బుఖారి, సంపుటి 4 కితాబుల్ ఇస్తఖ్రాజ్ ప్రచురణ 2008, ఖాదియాన్)

ఈ సంచికలో.....


(1) జుమా ప్రసంగం 23 జూన్ 2023 గలదు......

(2) దుఆల ప్రాముఖ్యత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఆధారంగా గలదు.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## దుఆల ప్రాముఖ్యత.......

దుఆతో ఎలా గొప్ప గొప్ప కార్యములను నెరవేర్చవచ్చునో తెలుపుచు దుఆ ప్రాముఖ్యతను విస్తారముగా వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఒక సారి ఇట్లనిరి. వారు మిస్మరిజం అనగా శ్రద్ధ విద్య గురించి కూడ తెలిపినారు. మిస్మరిజంలో నైపుణ్యం గల వారు కూడ ఈ విద్యతో ప్రజలలో కొన్ని మార్పులు సృష్టించెదరు. కాని అవి తాత్కాలికమై, వ్యక్తిగతమై యుండును. విప్లవాత్మకముగా కూడ ఎలాంటి ప్రయోజనములు కలిగే విధముగా యుండవు. కాని దుఆలను పూర్తి షరతులతో చేసినచో అవి జాతుల భవిష్యత్తును మార్చివేయగలవు.

దీని వివరణలో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను తెలిపినారు. ఇది హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గురించి గలదు. నేను గత మూడు జుమాల కంటే ముందు కూడ హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారు ఒక పీర్ వద్ద యుండి ఎలా సాధన చేసిరో తెలిపియుంటిని. కాని అనంతరం వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్సలాంతో కూడ విశ్వాసము ఏర్పడెను. ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయిని గుర్తించిరి. ఏది ఏమైనప్పటికి ఇప్పుడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు పదాలలో దీని వివరణను ప్రస్తావింతును. శ్రద్ధ విద్యతో ఇతరునిపై ప్రభావము వేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ స్థాయి ఇచ్చేవారో దీని ద్వారా స్పష్టమగును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. శ్రద్ధ విద్య ఏమిటి? కొన్ని ఆటల పేరు మాత్రమే. కాని భూమ్యాకాశములను మార్చివేయ గల ఆయుధము దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనకు పూర్వమే బరాహీనె అహ్మదియ్య వ్రాసియుండిరి. అది సత్పురుషులలో పండితులలో చాలా ప్రాచుర్యం పొందినది. పీర్ మన్జూర్ అహ్మద్ గారు, పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ గారి తండ్రి సూఫీ అహ్మద్ జాన్ గారు ఆ కాలములో దైవప్రసన్నులలలో స్థానము పొందియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరపత్రమును చదివిన తర్వాత వారు ఉత్త ప్రత్యుత్తరమును వారితో ప్రారంభించిరి. ఎప్పుడైనా లుధ్యానా వచ్చినచో ముందుగానే నాకు తెలుపగలరని కోరికను వ్యక్తపరచిరి. దైవికముగా ఆ రోజులలోనే లుధ్యానా పర్యటించే అవకాశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు లభించినది. సూఫీ అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు విందు ఏర్పాటు చేసిరి. విందు తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారి గృహము నుండి తిరిగి వచ్చుచుండగా సూఫీ అహ్మద్ జాన్ గారు వెంట వచ్చిరి. వారు (సూఫీ అహ్మద్ జాన్ గారు) రత్తర్ ఛత్తర్ వారికి అభిమానిగా యుండిరి. గత సమీప కాలములో (వారు మాట్లాడుచున్న కాలములో) రత్తర్ ఛత్తర్ గారు భారతీయ మహాపురుషులలో చాలా గొప్ప స్థానము కలిగియుండిరి, ప్రాంతము మొత్తంలో ఖ్యాతి పొందియుండిరి. దైవభీతి, భక్తి శ్రద్ధలతో పాటు వారికి శ్రద్ధ విద్యలో చాలా నైపుణ్యము కలిగియుండిరి. వారు (పీర్ గారు) నమాజ్ చదివినప్పుడు వారు కుడి ఎడమ అనేక రోగులు వరుసలలో కూర్చునేవారు. నమాజ్ తర్వాత వారు సలాం త్రిప్పినప్పుడు కుడి ఎడమ ఊదేవారు కూడ. (దీని ప్రభావము పడేది. శ్రద్ధ విద్య ప్రభావముండును) తద్వారా రోగులకు స్వస్థత కలిగేది.

సూఫీ అహ్మద్ జాన్ గారు పన్నెండు సంవత్సరములు ఈ పీర్ గారి శిష్యరికము పొందిరి, వారు గిర్ని తిప్పించుకున్నారని నేను గత ఖుత్బాలో తెలిపియుంటిని. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మార్గములో సూఫీ అహ్మద్ జాన్ గారు ఇట్లు వేడుకొనిరి. నేను ఎన్నో సంవత్సరములు రత్తర్ ఛత్తర్ వారి సేవ చేసినాను. పలితముగా అక్కడి నుండి నాకెంత శక్తి లభించెననగా నా వెనుక వచ్చుచున్న వ్యక్తిపై నేను శ్రద్ధ వేసినచో (మిస్మిరిజం చేసినచో) అతడు అప్పటికిప్పుడే పడిపోవును చూడగలరు. ఇది వినగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలిచి, తన కర్ర కోణముతో భూమిపై ఒక చిహ్నమును ఏర్పరచుచు ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ప్రత్యేక ఉద్రేక స్థితి ఏర్పడినప్పుడు ఏదో తవ్వుచున్నట్లు ఇలా భూమిపై నిదానముగా తన కర్రను రాకేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిరి. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగి, కర్రతో ఇదే విధముగా భూమిని తవ్వడం మొదలు పెట్టి, ఇట్లనిరి. సూఫీ గారు! అతడు పడిపోయినచో దీనితో మీకేమి ప్రయోజనము కలుగును? అతనికేమి ప్రయోజనము కలుగును ? వారు (సూఫీ గారు) నిజముగనే దైవ సన్నిహితులు అయినందున అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెను. అందుకే ఈ విషయము వినగానే వారిపై ప్రభావము చూపెను. నేడు నేను ఈ విద్య నుండి పశ్చత్తాపము తెలుపుచున్నానను, ఇది ప్రాపంచిక విషయము, ధార్మిక విషయము కాదని నాకర్థమైనదని వారనిరి. అనంతరం ఈ విద్య ఇస్లాంకు ప్రత్యేకమైనది కాదు, ఎవైహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎవరైనా హిందువు, క్రైస్తవుడు ఈ విద్యలో నైపుణ్యం పొందగోరినచో పొందవచ్చును. అందుకే నేటి నుండి నా అభిమానులు ఎవరు కూడ దీనిని ఇస్లాం భాగముగా భావించకూడదు. కాని ప్రాపంచిక విద్యగా బావించి చేయదలచినచో చేయవచ్చునని వారొక కరపత్రము జారీ చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెనని నేను చెప్పియుంటిని. ఇందుకు మన వద్ద ఒక ఆశ్చర్యకర సాక్ష్యము గలదు. అదేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ప్రకటన చేయక పూర్వము బరాహీనె అహ్మదియ్య మాత్రమే వ్రాసి యుండిరి. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ అగునని వారు అర్థము చేసుకొనిరి. తాను ఏదో ఒక ప్రకటన చేయుదునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు కూడ అప్పటికి తెలియలేదు. ఆ రోజులలోనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఉత్తరములో ఒక పద్య పంక్తి వ్రాసిరి. గతములో కూడ నేనీ పంక్తిని ప్రస్తావించినాను.

హం మరీజౌంకి హై తుమీపే నిగాహ్ తుమ్
మసీహా బనో ఖుదా కే లియే

అనగా మా లాంటి రోగులకు మీరే ఆశాదీపం. దేవుని నామమున మీరు మా కొరకు మసీహా (వైద్యులు)గా మారగలరు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. వారు దైవ స్వప్నములు చూసేవారని ఈ విషయము తెలుపును. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ కాబోవుచున్నాడని అల్లాహ్ తాలా వారికి తెలిపియుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన కంటే ముందే వారు మృతి చెందిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయుదురు వారిని విశ్వసించుటలో మీరు ఆలస్యము చేయకూడదని వారు సంతానాన్ని ఆదేశించియుంటిరి. వారి గురించి మరింత పరిచయము ఏమనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ వివాహము కూడ వారి కుటుంబములో అయినదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వ్రాసిరి.(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 101 నుండి 103)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు వారి అల్లుడు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట ఏ స్థాయి కలిగి యుండును. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట నిలువలేదు. అల్లాహ్ తాలా ప్రసాదించిన సంకల్ప శక్తిలో మానవుని సంకల్పశక్తిలో చాలా వ్యత్యాస ముండును.

(ఏ మస్జిద్‌లో వారు ఖుత్బా ఇచ్చుచుండిరో ఇట్లనిరి) ఇదే మస్జిద్ ముబారక్‌లో అనగా పై కప్పున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో కూర్చునే వారు. ఒక సారి వారు సమావేశములో ఉపస్థితులై యుండగా లాహోర్‌లో ఏదో ఒక కార్యాలయములో కోశాధికారిగా పని చేయుచున్న హిందువు వ్యక్తి మిస్మరిజంలో మంచి నిపుణైడు యుండెను. నేను మిర్జా గారి మీద మిస్మరిజం చేయడంతో వారు సమావేశములో నృత్యము చేయుదురు, తద్వారా (నవూజుబిల్లాహ్) ప్రజల ముందు వారికి అవమానము జరుగునని ఒక వివాహ బృందముతో అతడు ఖాదియాన్‌కు వచ్చెను. ఈ సంఘటనను స్వయముగా ఆ హిందువు ఒక అహ్మదీకి వినిపించెను. ఈ పుస్తకము ఫలానా హిందువుకు ఇవ్వగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్‌కు చెందిన ఈ అహ్మదీతో తన పుస్తకము పంపిరి. ఆ అహ్మదీ మిత్రులు ఆ పుస్తకము అందించిరి. హజ్రత్ గారు తమ పుస్తకము మీకెందుకు పంపినారు, మీకు వారితో గల సంబంధమేమిటని అతనితో ప్రశ్నించిరి. అప్పుడు ఆ హిందువు తన సంఘటన వినిపించెను. నాకు మిస్మరిజంలో ఎంత పైపుణ్యత గలదనగా నేను ఒక తాంగాలో కూర్చొని ఒక వ్యక్తిపై శ్రద్ధ వేయగా నేను శ్రద్ధ వేసిన వ్యక్తి తాంగా వెనుక పరుగెత్తుకుంటూ వచ్చును. వాస్తవానికి నేను తెలియదు అతడు నాకు తెలియదు. (10వ పేజిలో)

# జుమా ప్రసంగము

గత శుక్రవారం నాటి ప్రసంగంలో ప్రస్తావించినట్లుగా, మహా ప్రవక్త (స) యొక్క గూఢాచారులు తిరిగి వచ్చి ఒక బృందం లేదా సైన్యం సమీపిస్తున్న వార్తను వెల్లడించారు. ఖురైష్‌ల సైన్యం తమ వర్తక బృందాన్ని కాపాడుకోవడానికి సమీపిస్తున్నదనే వార్త తెలుసుకున్న దైవ ప్రవక్త, తమ సహచరులను సంప్రదించి, ఖురైషుల పరిస్థితిని వారికి తెలియజేశారు.

బార్క్ అల్-ఘిమాద్ మక్కాకు దక్షిణాన, దాదాపు 430 కిలోమీటర్ల దూరంలో, సుదూర ప్రదేశంలో ప్రధాన ప్రయాణ మార్గం నుండి దూరంగా ఉందని ఒక చరిత్రకారుడు రాశారు. ఎక్కువ దూరం మరియు అక్కడికి ప్రయాణించడం కష్టతరమైన కారణంగా, ఉర్దూలో కోహ్-ఎ-కాఫ్ సుదూరాన్ని సూచిస్తుంది మరియు సూచించినట్లుగా, ఇది ఒక అంచనాకు ఉపయోగించబడింది.

“బదర్ సమయంలో, మదీనా వెలుపల యుద్ధం జరగబోతుండగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సహచరులందరినీ సమావేశపరిచి ఇలా అన్నారు: ఓ ప్రజలారా, నేను మీ సలహాను కోరుతున్నాను, ఎందుకంటే మనం పోరాడబోతున్నామని నేను తెలుసుకున్నాను. వ్యాపార బృందానికి బదులుగా, మనము మక్కా సైన్యాన్ని ఎదుర్కొంటాము. ఒకరి తర్వాత ఒకరు, ముహాజిరిన్ సహచరులు లేచి నిలబడి, ‘ఓ అల్లాహ్ ప్రవక్తా!, మీరు ఖచ్చితంగా యుద్ధానికి బయలుదేరవచ్చు. మేము మీతో ఉన్నాము.’ అని అన్నారు.

ఆ వృద్ధుడు మహా ప్రవక్త (స) చేరుకున్న ప్రదేశం పేరు చెప్పాడు. అతను ఇంకా ఇలా అన్నాడు, “ఖురైషులు ఫలాన రోజున వెళ్లిపోయారని నేను కూడా తెలుసుకున్నాను. నా సమాచారం నిజమైతే, వారు ఫలాన ప్రదేశానికి చేరుకుని ఉండాలి. అతను ఖురైష్‌లు ఉన్న ప్రదేశం పేరును ప్రస్తావించాడు. అతని రెండు ప్రకటనలు సరైనవే.

శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని ఎంచుకున్న తరువాత, తదుపరి దశ మహా ప్రవక్త (స) విశ్రాంతి కోసం స్థలాన్ని సిద్ధం చేయడం. ఔస్ తెగ నాయకుడు సాద్ బిన్ ముఆజ్ సూచన మేరకు, సహచరులు మైదానానికి ఒక వైపున మహా ప్రవక్త (స) కోసం శిబిరాన్ని సిద్ధం చేశారు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ ఇలా అన్నారు: “ఓ అల్లాహ్ యొక్క దూత! మీరు విశ్రాంతి తీసుకోవడానికి మేము మీ కోసం శిబిరాన్ని సిద్ధం చేయకూడదా?

ఖురైషులు రాకముందే మహా ప్రవక్త (స) సహచరులను యుద్ధానికి వరుసలలో నిలబెట్టుచున్నారు. మహా ప్రవక్త (స) ఒక బాణం సహాయంతో వరుసలను సరి చేస్తున్నారు. దాని ద్వారా హుజూర్ (స) ముందుకు కదలమని లేదా వెనుకకు అడుగు వేయమని సంజ్ఞ చేస్తున్నారు. , అలా వరుసలు సక్రమంగా ఏర్పడ్డాయి. ఆ తరువాత మహా ప్రవక్త (స) ఒక పతాకమును హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమర్ రజికు అందజేయగా, హుజూర్ (స) ఆ పతాకమును ఎక్కడ ఉండాలని సూచించారో వారు రజి ఆ పతాకమును అక్కడే నాటినారు.

ఇప్పుడు నేను మరణించిన కొంతమంది సభ్యుల విశిష్టతలను గూర్చి ప్రస్తావించాలను కుంటున్నాను, వారిలో మొదటి వ్యక్తి గౌరవనీయులైన ఖారీ ముహమ్మద్ ఆషిక్ సాహిబ్, వారు 85 ఏళ్ల వయసులో వారు ఇటీవల కన్నుమూశారు. తదుపరి ప్రస్తావన నూర్-ఉల్-దిన్ అల్-హుస్నీ సాహిబ్, గారిది. వారు 82 సంవత్సరాల వయస్సులో మే 25 న జైలులో ఉండగానే మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 జూన్ 2023 (23 ఎహ్సాన్ 1402)మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత శుక్రవారం నాటి ప్రసంగంలో ప్రస్తావించినట్లుగా, మహా ప్రవక్త (స) యొక్క గూఢాచారులు తిరిగి వచ్చి ఒక బృందం లేదా సైన్యం సమీపిస్తున్న వార్తను వెల్లడించారు. ఖురైష్‌ల సైన్యం తమ వర్తక బృందాన్ని కాపాడుకోవడానికి సమీపిస్తున్నదనే వార్త తెలుసుకున్న దైవ ప్రవక్త, తమ సహచరులను సంప్రదించి, ఖురైషుల పరిస్థితిని వారికి తెలియజేశారు. దీనిపై హజ్రత్ అబూ బకర్ రజి లేచి నిలబడి అద్భుతమైన ప్రసంగం చేశారు, ఆ తర్వాత హజ్రత్ ఉమర్ రజి కూడా లేచి అద్భుతమైన ప్రసంగం చేశారు. అప్పుడు, హజ్రత్ మిక్దాద్ బిన్ అమర్ రజి లేచి, వినయంగా సమర్పించి, “ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! అల్లాహ్ మీకు ఆజ్ఞాపించిన దాని వైపు నడవండి. మేము మీతో ఉన్నాము. అల్లాహ్ ప్రమాణం!, ఇశ్రాయేలీయులు మోషేతో చెప్పిన విధముగా మేము మీకు చెప్పము అనగా ఫజ్‌హబ్ అంత వ రబ్బుక ఫఖాతిలా ఇన్నా హా హున ఖాయిదూన్ (మాయిదాహ్: 25) వెళ్ళుము. నీవు నీ దేవుడు శత్రువులతో పోరాడండి. మేము ఇక్కడే కూర్చొని ఉంటాము. అందుకు భిన్నముగా అనగా మీరు మరియు అల్లాహ్ యుద్ధాన్ని ప్రారంభించండి. మేము తప్పకుండా మీతోపాటు యుద్ధంలో పాల్గొంటాము.

నిన్ను సత్యంతో ప్రవక్తగా పంపించిన అల్లాహ్ మీద ప్రమాణం! , మీరుమమ్మల్ని బార్క్ అల్-ఘిమాద్‌కు నడిపించినా, మేము మీతో వస్తాము.” బార్క్ అల్-ఘిమాద్‌ను గూర్చి ఇది మక్కా నుండి ఐదు రోజుల ప్రయాణ దూరంలో యెమెన్‌లో ఉందని వ్రాయబడింది. ఇది అరబ్బులు ఉపయోగించిన సామెత, ఇది చాలా దూరాన్ని సూచిస్తుంది. దీనిని అనుసరించి, మరల వారు ఇలా అన్నారు: : “మీరు మీ గమ్యాన్ని చేరుకునే వరకు మేము మీ వైపు శత్రువులతో పోరాడుతూనే ఉంటాము.” అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శుభాకాంక్షలు తెలిపారు మరియు వారి కోసం ప్రార్థించారు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పుట 420-421, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)(ఖుజ్వాతునబ్వీ (స) అబుల్ కలామ్ ఆజాద్ పుట 30, ప్రచురణ సిటి బుక్ పాయింట్ 2014)

బార్క్ అల్-ఘిమాద్ మక్కాకు దక్షిణాన, దాదాపు 430 కిలోమీటర్ల దూరంలో, సుదూర ప్రదేశంలో ప్రధాన ప్రయాణ మార్గం నుండి దూరంగా ఉందని ఒక చరిత్రకారుడు రాశారు. ఎక్కువ దూరం మరియు అక్కడికి ప్రయాణించడం కష్టతరమైన కారణంగా, ఉర్దూలో కోహ్-ఎ-కాఫ్ సుదూరాన్ని సూచిస్తుంది మరియు సూచించినట్లుగా, ఇది ఒక అంచనాకు ఉపయోగించబడింది. దీని అర్థం మహా ప్రవక్త (స) ఎంత దూరం వెళ్లినా, అనుచరులు కూడ మహా ప్రవక్త (స) పక్కనే ఉ

ంటారు. (ధైరా మాఆరిఫ్ సిరత్ ముహమ్మద్సా రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం వాల్యూం. 6, పేజి. 139, బజామ్ ఇక్బాల్, లాహోర్, ఏప్రిల్ 2022)

హజ్రత్ మిక్దాదాద్ రజి పఠించిన పద్యం సూరహ్ అల్–మాయిదాలోనిదని మరియు ఈ సూరా చాలా కాలం తరువాత అవతరింపబడిందని కొంతమంది చరిత్రకారులు దీనికి సంబంధించిన ప్రశ్నను లేవనెత్తారు. కావున ఆ సందర్భంలో ఈ సూక్తిని పఠించడం అనుమానంగా ఉంది. అయినప్పటికీ, పండితులు దీనికి కొన్ని సాధ్యమైన వివరణలను కూడా అందజేస్తారు, ఉదాహరణకు, ముసల్మానులు మదీనాలో యూదుల నుండి ఇజ్రాయెల్‌ల యొక్క ఈ ప్రకటనను విని ఉండవచ్చు లేదా తరువాతి వ్యాఖ్యాతలలో ఒకరు ఈ సూక్తిని జోడించి ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ, ఈ కథనం చరిత్ర పుస్తకాలలో తరచుగా ఉల్లేఖించబడినందున, ఈ అభ్యంతరం పెద్దగా ప్రాముఖ్యతను కలిగి ఉండదు. అలాగే, ఇబ్న్ హజ్జర్ రాసిన బుఖారీ, ఫత్–ఉల్–బారీ యొక్క వ్యాఖ్యానం ప్రకారం హజ్జత్–ఉల్–విదా సందర్భంలో మొత్తం సూరా అల్–మాయిదా అవతరించింది అని అనడం సరి కాదు. ఆ అధ్యాయానికి చెందిన కొన్ని సూక్తులు గతంలో కూడ అవతరించాయి. కావున వాటిలోని ఒక సూక్తిని బద్ర్ యుద్ధం సందర్భంగా హజ్రత్ మిక్దాద్ రజి పఠించారు. ఏది ఏమైనప్పటికీ, ముస్లింలు యూదుల నుండి ఈ మాట వినడం కూడా నిజం కావచ్చు.

ఈ ముగ్గురు అంటే, హజ్రత్ అబూ బకర్ రజి, హజ్రత్ ఉమర్ మరియు హజ్రత్ మిక్దాద్ రజిలు ముహాజిరిన్‌లకు చెందినవారు. అందుకే మహా ప్రవక్త (స) అన్సార్ల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని భావించారు. (మౌలానా సఫీ అల్–రహ్మాన్ ముబారక్‌పురి, అల్–రహీక్ అల్–మఖ్తుమ్, పేజి 285, అల్–మక్తబా అల్–సలాఫియా, లాహోర్) (ఫత్ అల్–బారి, వాల్యూం. 2, పే. 201,) అధారం దాయిరా మా' ఆరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రసూల్ అల్లా, వాల్యూం. 6, పేజి 139, బజామ్ ఇక్బాల్, లాహోర్, ఏప్రిల్ 2022) కావున మహా ప్రవక్త (స) ఇలా అన్నారు, “ఓ ప్రజలారా, నాకు మీరు సలహా ఇవ్వండి” వాస్తవానికి అన్సార్ల నుండి సూచనను కోరడమైనది. బహుశా దీనికి మరొక కారణం ఏమిటంటే, అక్బా ప్రతిజ్ఞ సమయంలో, వారు రజి అంటే, అన్సార్‌లు ఇలా అన్నారు, “ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త మీరు మా నగరానికి రానప్పుడు, మేము మీ పట్ల బాధ్యత వహించము, కానీ మీరు మదీనాకు వచ్చినప్పుడు, మేము ఖచ్చితంగా మీకు బాధ్యత వహిస్తాము. మేము మా పిల్లలను మరియు మా మహిళలను రక్షించినట్లే, మేము అన్నింటి నుండి మిమ్మల్ని రక్షిస్తాము. నిజానికి మహా ప్రవక్త (స) మదీనాపై దాడి చేసే శత్రువులను మాత్రమే అన్సార్‌లు ఎదుర్కొంటారని, తమ నగరం వెలుపల శత్రువులను ఎదుర్కోవడం తమ బాధ్యత కాదని ఎక్కడ అన్సార్‌లు భావిస్తారో అని మహా ప్రవక్త (స) తమ ఆందోళనను వ్యక్తం చేశారు. అయితే, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఈ విషయాన్ని తెలియజేసినప్పుడు, హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ఇలా అన్నారు: “ఓ అల్లాహ్ ప్రవక్తా! బహుశా మీరు కోరేది మా సలహాయే కావచ్చు.” ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ సఅద్ రజి ఇలా అన్నారు, “నిజానికి, మేము మిమ్ములను విశ్వసించాము, మీ సత్యానికి సాక్ష్యమిచ్చాము మరియు మీరు తీసుకువచ్చిన మతం సత్యమని సాక్ష్యమిచ్చాము. అంతేకాకుండా, మేము మీకు వాగ్దానం చేసాము మరియు మీ సూచనలను పాటిస్తానని గట్టిగా ప్రమాణం చేసాము. ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు కోరుకున్న చోటికి వెళ్లండి, మేము మీతో ఉన్నాము. మీరు మమ్మల్ని సముద్రంలోకి తీసుకెళ్లి, మీరే లోపలికి వెళితే, మేము కూడా మీతో పాటు దానిలోకి ప్రవేశిస్తాము మాలో ఒక్కరు కూడా వెనుకడుగు వేయరని, మిమ్మల్ని సత్యంతో పంపిన అల్లాహ్ పై మేము ప్రమాణం చేస్తున్నాము. శత్రువును ఎదుర్కోవడానికి రేపు మీరు మమ్మల్ని తీసుకువెళితే మేము అసంతృప్తి చెందము. మేము యుద్ధంలో దృఢంగా ఉంటాము, శత్రువులను ఎదుర్కొన్నప్పుడు మేము విధేయత చూపుతాము మరియు మీ కళ్ళకు ఆనందాన్ని కలిగించే ఆ విజయాలను మేము సాధించగలమని మేము ఆశిస్తున్నాము. కాబట్టి, అల్లా ఆశీర్వాదంతో మమ్మల్ని మీతో తీసుకెళ్లండి.

సహీహ్ ముస్లిం యొక్క కథనంలో, ఈ పదాలు హజ్రత్ సాద్ బిన్ ఉబాదాఅకు ఆపాదించబడ్డాయి, అయితే, ఎక్కువ కథనాల ప్రకారం, హజ్రత్ సాద్ బిన్ ఉబదహ్ బద్ర్ యుద్ధంలో పాల్గొనలేదు, అందువల్ల, చరిత్రకారులు రెండు కథనాల మధ్య ఏకీకృతం చేయడానికి ప్రయత్నించారు మరియు బహుశా రెండు సార్లు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సలహా సేకరించవచ్చును. మొదటిది మదీనాలో వ్యాపార బృందంను గురించి వార్తలను అందుకున్నప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఈ ప్రకటన చేసి ఉండవచ్చును, మరియు రెండవసారి దైవ ప్రవక్త (స) సలహా తీసుకున్నప్పుడు, ప్రయాణ మార్గంలో ఉన్నప్పుడు హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ఈ మాటలు మాట్లాడి ఉండవచ్చును. ఏది ఏమైనప్పటికీ, వివిధ వ్యాఖ్యాతలు తమ వ్యాఖ్యానంలో వ్రాశారు, కానీ వాస్తవానికి, హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ఈ విధంగా చెప్పారు. హజ్రత్ సఅద్ రజి మాటలు విని, మహా ప్రవక్త (స) సంతోషంతో నిండిపోయారు, “వెళ్ళండి! మీకు శుభవార్త. సర్వశక్తిమంతుడైన అల్లా రెండు బృందాలలో ఒకదానిపై విజయం అందిస్తానని వాగ్దానం చేశాడు. ఈ సమయంలో, శత్రువులు చంపబడిన తర్వాత పడిపోయే ప్రదేశాలను నేను చూస్తున్నానని దేవునిపై ప్రమాణం చేస్తున్నాను అని అన్నారు. (ఇబ్నే హిషామ్, సిరాహ్ తుల్–నబావియా పుట 421, ప్రచురణ దార్ అల్–కుతుబ్ అల్–'ఇల్మియా, బెహ్‌రూత్ 2001, ) ( షర్హ్ అల్–జుర్కానీ వాల్యూం. 2, దారుల్ కుతుబులఆల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఈ మాటలు విన్న సహచరులు సంతోషించారు, కానీ అదే సమయంలో వారు రజి ఆశ్చర్యంతో ఇలా అన్నారు: హల్లా జకర్త లనాల్ ఖితాల ఫనస్త ఇద్ అనగా “ఓ అల్లాహ్ ప్రవక్త! ఖురైషుల సైన్యం గురించి మీకు ముందే తెలిసి ఉంటే, మేము మదీనాలో ఉండగానే యుద్ధానికి సంబంధించిన అవకాశాలను మాతో ఎందుకు ప్రస్తావించలేదు, మేము బయలుదేరడానికి ముందే సిద్ధం అయ్యేవారము కదా!. అయితే, ఈ వార్త మరియు సలహా ఉన్నప్పటికీ, మరియు ఈ రెండు బృందాలలో ఒకదానిపై ముస్లింలు ఖచ్చితంగా విజయం సాధిస్తారని అల్లాహ్ నుండి మహా ప్రవక్త (స) ఈ సంతోషకరమైన వార్తను అందించినప్పటికీ, ముస్లింలు ఏ పార్టీని ఎదుర్కొంటారో ఇప్పటి వరకు ఖచ్చితముగా తెలియలేదు. వారు ఈ రెండు సమూహాలలో ఒకదానిని ఎదుర్కొనే అవకాశాన్ని గ్రహించారు మరియు సహజంగానే రెండింటిలో బలహీనమైన వారిని ఎదుర్కోవాలని కోరుకున్నారు, అంటే వారువ్యాపార బృందంతో తలపడాలని కోరుకున్నారు. (సీరత్ ఖతం–ఉన్–నబియ్యీన్ (స), హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్, పేజీ. 355, 1996 ఎడిషన్)

హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి ఈ విషయంలో ఇలా వ్రాశారు: “బదర్ సమయంలో, మదీనా వెలుపల యుద్ధం జరగబోతుండగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సహచరులందరినీ సమావేశపరిచి ఇలా అన్నారు: ఓ ప్రజలారా, నేను మీ సలహాను కోరుతున్నాను, ఎందుకంటే మనం పోరాడబోతున్నామని నేను తెలుసుకున్నాను. వ్యాపార బృందానికి బదులుగా, మనము మక్కా సైన్యాన్ని ఎదుర్కొంటాము. ఒకరి తర్వాత ఒకరు, ముహాజిరిన్ సహచరులు లేచి నిలబడి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా!, మీరు ఖచ్చితంగా యుద్ధానికి బయలుదేరవచ్చు. మేము మీతో ఉన్నాము.' అని అన్నారు. అయితే, ఒక సహచరుడు తమ ఆలోచనలను వ్యక్తపరిచిన ప్రతిసారీ, మహా ప్రవక్త!, 'ఓ ప్రజలారా, నేను మీ సలహాను కోరుతున్నాను' అని చెప్పడానికి అనుసరించేవారు. ముహాజిరిన్‌లు తమ సూచనలను ఇస్తున్నప్పటికీ, మహా ప్రవక్త అన్సారుల నుండి సమాధానం కోసం ఎదురు చూడసాగారు. మరోవైపు దురాక్రమణదారులు మక్కా ప్రజలే కాబట్టి, అన్సార్‌లు మౌనంగా ఉన్నారు. అన్సార్‌లు మక్కా వారితో పోరాడటానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తే, బహుశా ముహాజిరిన్‌లు మనస్తాపం చెందవచ్చు ఎందుకనగా వారు తమ బంధువులను చంపడానికి తమ ఆత్రుతను వ్యక్తం చేస్తున్నారని భావించి వారు దానిని ఇష్టపడకపోవచ్చు. అయితే, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పదేపదే సలహా కోరిన తర్వాత, అన్సార్ల నుండి ఒక సహచరుడు లేచి నిలబడి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఒకరి తర్వాత ఒకరు, మీకు సలహా ఇస్తున్నారు. ఒక ముహాజిర్ నిలబడి పోరాడటానికి వారి సుముఖతను ధృవీకరిస్తారు, అయినప్పటికీ మీరు ప్రజలను సలహాలను ఇవ్వమని అడుగుతున్నారు. దీన్ని బట్టి మీరు అన్సార్లను ఉద్దేశించి మాట్లాడుతున్నట్లు అనిపిస్తోంది.' అని విన్నవించుకోగా, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సానుకూలంగా సమాధానం ఇచ్చారు. అప్పుడు సహచరుడు ఇలా అన్నాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మా ముహాజిరిన్ సోదరులకు వేదన కలిగించే భయంతో మేము మౌనంగా ఉన్నాము. మేము పోరాడటానికి సుముఖత వ్యక్తం చేస్తే, ముహాజిరిన్లు మేము వారి

కుటుంబాలను మరియు బంధువులను చంపాలని ప్రతిపాదిస్తున్నామని భావించవచ్చు.' అని భయపడ్డాము. మరల వారు ఇలా అన్నారు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! బహుశా మీరు మేము అకాబాలో చేసిన ప్రతిజ్ఞను సూచిస్తున్నారా? అనగా శత్రువులు మదీనాపై దాడి చేస్తే మీకు సహాయం చేస్తాము, ఒకవేళ మదీనా వెలుపల జరిగే యుద్ధానికి మేము బాధ్యులం కాలేము.' అని దాని గూర్చి ఆలోచిస్తున్నారా? అని విన్నవించుకోగా, మహా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అవును, నిజంగా ఆ విషయాన్నే ఆలోచిస్తున్నానను అని అన్నారు. అప్పుడు ఆ.' సహచరుడు, 'ఓ అల్లాహ్‌ప్రవక్తా! మేము ఆ ఒడంబడిక చేసుకున్న సమయంలో, మీ నిజమైన స్థితిని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాము. ఓ అల్లాహ్ ప్రవక్తా, మీ సత్యం మాకు తెలిసిపోయింది. మరియు మీ గురించి మాకు స్పష్టంగా అర్థమైంది. కావున ఆ ఒడంబడికకు ఇక ఎలాంటి ప్రాముఖ్యత లేదు. సముద్రం మన ముందు ఉంది. మీరు ఆజ్ఞ ఇస్తే, మేము మా గుర్రాలపై స్వారీ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. యుద్ధం జరిగితే, దేవుని ప్రమాణం! మేము మీ కుడి మరియు ఎడమ వైపున పోరాడుతాము మరియు మీ ముందు మరియు మీ వెనుక మేము పోరాడతాము. శత్రువులు మా శవాలను తొక్కితే తప్ప మిమ్మల్ని చేరుకోలేరు." అని అన్నారు. (సైర్-ఎ-రుహానీ, అన్వర్-ఉల్-ఉలూమ్, వాల్యూం. 24, పేజీలు. 532-533).

ఈ సలహాను అనుసరించి, దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం అక్కడి నుండి బయలుదేరి, వివిధ మార్గాలలో బద్ర్ దగ్గరికి చేరుకున్నారు.

బదర్ గురించిన వివరాలు ఇదివరకే చెప్పబడ్డాయి, అయితే నేను వాటిని మరోసారి ప్రస్తావిస్తాను. బదర్ మదీనాకు నైరుతి దిశలో 150 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీని ప్రకృతి దృశ్యం ఓవల్ ఆకారంలో మరియు ఎడారి లాంటి మైదానం, ఐదున్నర మైళ్ల పొడవు మరియు నాలుగు మైళ్ల వెడల్పుతో ఉంటుంది. దాని చుట్టూ ఎత్తైన పర్వతాలు ఉన్నాయి మరియు అనేక బావులు మరియు తోటలు ఉన్నాయి, ఇక్కడ యాత్రికులు తరచుగా శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు. బదర్‌కు దగ్గరగా వచ్చిన కొద్దిసేపటి తర్వాత, మహాప్రవక్త (స) మరియు హజ్రత్ అబూ బకర్ రజి ఒక వృద్ధ అరబ్ వ్యక్తి వద్దకు చేరుకొని అక్కడే నిలిచిపోయారు. వారి తమ గుర్తింపును ఖురైష్‌ల గురించి మరియు ముహమ్మద్ (స) గురించి వెల్లడించకుండా ఆ వృద్ధున్ని గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు అ వృద్ధుడు మీరు ఏ తెగకు చెందిన వారో తెలుపండి. ఆ తరువాతనే నేను మీకు నా గురించి తెల్పుతాను అని అన్నాడు. అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా జవాబిచ్చారు, "మేము అడిగిన దాని గురించి మీరు మాకు చెప్పిన తర్వాత, మేము కూడా మా గురించి మీకు చెప్తాము." "ఒకటి బదులుగా మరొకటి?" అని వృద్ధుడు అడిగాడు. అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. వృద్ధుడు ఇలా అన్నాడు, "ముహమ్మద్ (స) మరియు అతని అనుచరులు వెల్లడించకుండా, వారు రజి మదీనా నుండి ఫలాన రోజున బయలుదేరారని నేను తెలుసుకున్నాను. నా సమాచారం నిజమైతే, వారు ఈ సమయంలో ఫలాన ప్రదేశంలో ఉండాలి. " ఆ వృద్ధుడు మహా ప్రవక్త (స) చేరుకున్న ప్రదేశం పేరు చెప్పాడు. అతను ఇంకా ఇలా అన్నాడు, "ఖురైషులు ఫలాన రోజున వెళ్లిపోయారని నేను కూడా తెలుసుకున్నాను. నా సమాచారం నిజమైతే, వారు ఫలాన ప్రదేశానికి చేరుకుని ఉండాలి. అతను ఖురైష్‌లు ఉన్న ప్రదేశం పేరును ప్రస్తావించాడు. అతని రెండు ప్రకటనలు సరైనవే. ఈ సమాచారం ఇచ్చిన తర్వాత, వృద్ధుడు, "మీరు ఏ తెగకు చెందినవారు?" అని అడిగాడు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "మేము నీటి నుండి వచ్చాము" అని జవాబిచ్చారు. దీనిని అనుసరించి, దైవ ప్రవక్త (స) అతని నుండి వెనుదిరిగారు. వృద్ధుడు అడిగాడు, "మీరు నీటి నుండి వచ్చారా? అంటే ఏమిటి? మీరు ఇరాక్ నీటిని సూచిస్తున్నారా?" ఇక్కడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానానికి ఒకటి కంటే ఎక్కువ అర్థాలు ఉన్నట్లుగా ఉంది. చరిత్రకారులు కూడా దీనిపై సుదీర్ఘంగా చర్చించారు. సూచనలను సేకరించే పనిలో ఉన్న మా బృందం దీనికి సంబంధించి చరిత్రకారుల అభిప్రాయాలను కూడా సేకరించింది. నేను దీని సారాంశాన్ని అందజేస్తాను. మహా ప్రవక్త వాగ్దానం చేసిన ట్లుగా సరైన సమాధానం ఇవ్వలేదని చరిత్రకారులు లేవనెత్తారు. మహా ప్రవక్త (స) అలా చేయలేదని చెప్పి ఇతర చరిత్రకారులు దీనిని ఖండించారు. ఆс హుజూర్ (స) వారికి పలు అర్థాలు వచ్చే విధముగా సమాధానం ఇచ్చారు. తద్వారా అది అబద్ధం కాదు. పైగా భయంకరమైన యుద్ధ పరిస్థితుల దృష్ట్యా తాము శిబిరం ఏర్పాటు చేసుకున్న ప్రాంతం కూడ తెలియకుండా ఉంటుంది. ఎందుకనగా మేము నీటి నుండి వచ్చాము అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయంను చూసినచో ఆ సమాధానం ఖుర్‌ఆన్ బోధనల ప్రకారంగా ఉన్నదని తెలుస్తుంది. అనగా మేము ప్రతి ప్రాణిని నీటితో సృష్టించాము. ఈ విషయాన్ని ఒక జీవిత చరిత్రను లిఖించువారు వ్రాసారు. ఆ రచయిత పేరు అబూబకర్ జాబిరుల్ జజాయిరి. మరొకరు ఇలా పేర్కొన్నారు. అరబ్బులు తాము ఉండే ప్రాంతాన్ని తెలియజేయడానికి తమ సమీపంలో ఉన్నటు వంటి నీటి ప్రదేశాన్ని గూర్చి లేదా చెలిమను గూర్చి ప్రస్తావించేవారు. ఈ విషయాన్ని అల్లామా బురాహన్ హలబి పేర్కొన్నాడు. వారు ఇలా వ్రాసారు. ఈ విషయంలో ని మరొక ఆంతర్యమేమనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో ఏ చెలిమ వద్ద శిభిరాలను ఏర్పాటు చేసుకున్నారో ఆ ప్రాంతపు నీటిని గూర్చి యే చెప్పారు. అలా సంకేత రూపంలో తెలిపారు. కాని ఆ వృద్ధుడు మాత్రం ఇరాక్ ప్రాంతమని భావించాడు. నిజానికి బదర్ యొక్క ఆ చెలిమ కూడ ఇరాక్ వైపు ఉంటుంది. ఏది ఏమైనప్పటికి అల్లాహ్‌కే ఈ విషయ వాస్తవం తెలుసు.

ఆ తరువాత, మహా ప్రవక్త (స) సహచరుల వద్దకు తిరిగి వచ్చారు. సాయంత్రం, మహా ప్రవక్త హజ్రత్ అలీ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అల్-అవ్వామ్ మరియు హజ్రత్ సాద్ బిన్ అబీ వక్కాస్‌తో పాటు మరికొంతమంది సహచరులను బదర్‌లోని నీటి బుగ్గ వద్దకు పంపారు. అక్కడ, వారు నీరు తెచ్చే పనిలో ఉన్న ఖురైష్‌ల నుండి ఇద్దరు బానిసలను పట్టుకొచ్చారు. మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి ప్రార్థనలు చేస్తున్న సమయంలో సహచరులు వారిని పట్టుకుని ప్రశ్నించడం ప్రారంభించారు. ఖురైష్‌ల కోసం నీరు తీసుకురావడానికి తమను పంపినట్లు వారిద్దరూ అంగీకరించారు. సహచరులు వారు చెప్పినదానిని అంగీకరించలేదు మరియు వారు అబూ సుఫ్యాన్ వ్యక్తిగత పనివారిగా అనుమానించారు. అందువలన, సహచరులు వారితో చాలా కఠినంగా ప్రవర్తించారు. అనుచరులు వారిని బాధించగా అప్పుడు వారు తాము అబూ సుఫ్యాన్ సేవకులము అని అంగీకరించారు. అప్పుడు సహచరులు వారిని విడుదల చేశారు. తమ ప్రార్థనలను ముగించుకున్న తరువాత, మహా పవిత్ర ప్రవక్త (స) ఇలా అన్నారు, "వారు మీకు నిజం చెప్పినప్పుడు, మీరు వారిని కొట్టారు మరియు వారు మీకు అబద్ధం చెప్పినప్పుడు మీరు వారిని వదిలి వేశారు. దేవుని ప్రమాణం! వారు సత్యం పలికారు. వారు నిస్సందేహంగా ఖురైషుల బానిసలు." తరువాత, ఇద్దరు బానిసలను ఉద్దేశించి, మహా పవిత్ర ప్రవక్త (స) "ఖురైషుల గురించి చెప్పండి" అని అన్నారు. వారు ప్రతిస్పందిస్తూ, "దేవుని ప్రమాణం! లోయకు అవతలివైపున ఉన్న ఆ కొండ వెనుక వారి శిబిరం ఉంది." అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'వారు ఎంతమంది?" అని అడిగారు. వారు ప్రతిస్పందించారు, "వారు చాలా మంది ఉన్నారు." అని చెప్పారు. వారి కచ్చితమైన సంఖ్య ఏమిటని ప్రశ్నించగా, తమకు తెలియదని చెప్పారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అడిగారు, "వారు రోజూ ఎన్ని ఒంటెలను వధిస్తారు?" వారు "కొన్ని రోజులు 10 ఒంటెలను వధిస్తారు, మరికొన్ని రోజుల్లో తొమ్మిది ఒంటెలను వధిస్తారు." అని సమాధానం ఇచ్చారు. అప్పుడు వారిని గురించి, మహా ప్రవక్త (స) ఇలా అన్నారు, "వారు 900 నుండి 1000 మధ్య ఉన్నారు." మహా ప్రవక్త (స) వారు తినే ఒంటెల సంఖ్య ఆధారంగా ఈ అంచనా వేశారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల వారిని ఇలా అడిగారు, వారిలో ఖురైషుల నాయకులు ఎవరున్నారు. అందుకు వారు అబూ జహల్, 'ఉత్బా, షైబా, హకీమ్ బిన్ హిజామ్, ఉమయ్య బిన్ ఖలాఫ్ మొదలైన వారితో సహా అనేకమంది ఖురైషీ ముఖ్యుల పేర్లు చెప్పారు. అప్పుడు దైవ ప్రవక్త (స) ప్రజల వైపు తిరిగి ఇలా అన్నారు. "హాజ మక్కతు ఖద్ అల్‌ఖత్ ఇలైకుం అఫ్‌లాజ కబిదిహా " అనగా "గమనించండి, మక్కా తన నాయకులను మీ ముందు ఉంచింది."

(ఇబ్నే హిషామ్, అల్-సిరాహ్ అల్-నబావియా ప్రచురణ లెబనాన్: దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 2001 పేజీలు. 421-422) ( అట్లాస్ సిరత్ నబవి(స), పే. 216, దార్ అల్-ఇస్లాం, రియాజ్ 1424 ) ( సీరత్ హబీబ్ దో ఆలం రచయిత, అబూబకర్‌జాబిరుల్ జజాయిర్ , ఉర్దూ అనువాదం. పుట 185,) ( జియా అల్-ఖురాన్ పబ్లికేషన్స్, లాహోర్, 2015) ( అల్లామా బుర్హాన్ హలాబీ,

ఘజ్వత్ అల్-నబీ(స), పే. 81, దార్ అల్-ఇషాత్, కరాచీ , 2001)

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడా ఈ క్రింది పదాలలో దీని గురించి రాశారు: "మహా ప్రవక్త సహచరులను ఉద్దేశించి ఇలా అన్నారు: "హాజ మక్కతు ఖద్ అల్ఖత్ ఇలైకుం అఫ్లాజ కబిదిహా " "'మీరు ఇక్కడ ఉన్నారు! అక్కడ మక్కా తన గొప్ప నాయకులను మీ ముందు ఉంచింది.' ఇవి అపారమైన మరియు తెలివైన పదాలు, వీటిని మహా ప్రవక్త (స) స్వయంచాలకంగా పలికారు. కారణం ఏమిటంటే, బలహీనమైన ముస్లింలు ఖురైష్లకు చెందిన అనేక మంది ప్రఖ్యాత నాయకుల పేర్లను విని నిరుత్సాహపడటానికి బదులు, ఈ మాటలు వారి గ్రహణశక్తిని పెంచడానికి దారితీసింది, ఈ ఖురైష్ నాయకులను దేవుడు ముసల్మానులకు వేటగా పంపినట్లు.." (సీరత్ ఖతము-ఉన్-నబియ్యీన్, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి, పేజీ. 356, 1996 ఎడిషన్).

దీనిని అనుసరించి, మహా ప్రవక్త (స) తన సైన్యాన్ని ముందుకు సాగమని ఆదేశించాడు, తద్వారా వారు విగ్రహారాధకుల రాకకు ముందు బదర్ బావికి చేరుకోవచ్చు ఫలితముగా విగ్రహారాధకులు పైచేయి సాధించలేరు. అందువల్ల, మహా ప్రవక్త ఇషా సమయంలో బదర్‌కు దగ్గరగా ఉన్న బావి వద్దకు చేరుకున్నారు. (మౌలానా సఫీ అల్-రహ్మాన్ ముబారక్‌పురి, అల్-రహీక్ అల్-మఖ్తుమ్, పేజి 288, అల్-మక్తబాహ్ అల్-సలాఫియా, లాహోర్)

ఈ సందర్భంగా హజ్రత్ హుబ్బాబ్ బిన్ అల్ ముంజిర్ ఒక సలహా ఇచ్చారు. మహా ప్రవక్త (స) బదర్ కు దగ్గరగా ఉన్న బావి వద్దకు చేరుకున్నప్పుడు, హుబ్బాబ్ బిన్ అల్ ముంజిర్ ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు దైవ ఆజ్ఞతో ఇక్కడ విడిది చేశారా? మేము ఈ స్థలం నుండి కదలకూడదా, లేదా ఇది మీ అభిప్రాయమా? మరియు యుద్ధ వ్యూహమా? " అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు: "ఇది ఊహాజనిత మరియు కేవలం యుద్ధ వ్యూహంపై ఆధారపడింది." ఇది విన్న హుబ్బాబ్ బిన్ అల్-ముంజిర్ ఇలా అన్నారు: "ఈ స్థలం అనువైనది కాదు. మనం ముందుకు వెళ్ళి ఖురైష్‌లకు దగ్గరగా ఉన్న నీటి చెలిమను స్వాధీనం చేసుకోవడం మంచిది. ఇంకా, అన్ని ఇతర బావులను మూసివేసి, మన కోసం ఒక నీటి తొట్టెను ఏర్పాటు చేసుకుందాం. ఫలితంగా, మనం శత్రువుతో పోరాడినప్పుడు, మనకు నీళ్ళు ఉంటాయి. మరియు శత్రువుకు నీళ్ళు ఉండవు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: "మీరు చెప్పింది నిజమే" ఆ తరువాత సైన్యాన్ని ఖురైష్‌లకు దగ్గరగా ఉన్న బావి వద్దకు తీసుకెళ్లి శిబిరం ఏర్పాటు చేశారు. హుజూర్ (స) ఆదేశాల మేరకు, మిగిలిన బావులు మూసివేయబడ్డాయి మరియు ముస్లింలు విడిది చేసిన చోట, ఒక నీటి తొట్టె తయారు చేయబడింది. ఈ సూచన సిరత్ ఇబ్న్ హిషామ్ నుండి వచ్చింది.

(ఇబ్న్ హిషామ్, సిరత్ ఇబ్న్ హిషామ్ ప్రచురణ దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 2001, పేజి 424)

శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని ఎంచుకున్న తరువాత, తదుపరి దశ మహా ప్రవక్త (స) విశ్రాంతి కోసం స్థలాన్ని సిద్ధం చేయడం. ఔస్ తెగ నాయకుడు సాద్ బిన్ ముఅజ్ సూచన మేరకు, సహచరులు మైదానానికి ఒక వైపున మహా ప్రవక్త (స) కోసం శిభిరాన్ని సిద్ధం చేశారు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ యొక్క దూత! మీరు విశ్రాంతి తీసుకోవడానికి మేము మీ కోసం శిభిరాన్ని సిద్ధం చేయకూడదా? " ('సీరత్ అల్-హలబియా, వాల్యూం. 2 ప్రచురణ దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 2002 పేజి 213)

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఈ సంఘటన గురించి వివరంగా వ్రాసారు, నేను ఇంతకు ముందు ప్రస్తావించాను. అయితే, ఇక్కడ కూడా ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

"శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని ఎంపిక చేసిన తర్వాత, ఆస్ అధిపతి సాద్ బిన్ ముఅజ్ ప్రతిపాదనపై, మహా ప్రవక్త (స) కోసం మైదానంలో ఒక వైపున ఒక శిభిరం సిద్ధం చేయబడింది. సాఅద్ మహా ప్రవక్త (స) యొక్క ఒంటెను గుడారానికి దగ్గరగా కట్టి ఇలా అన్నారు: ""ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ గుడారంలో కూర్చోండి, మేము అల్లాహ్ పేరిట శత్రువుతో పోరాడుతాము. అల్లా మనకు విజయాన్ని ప్రసాదిస్తే, అప్పుడు మన కోరిక నెరవేరినట్లు అవుతుంది. ఒకవేళ పరిస్థితులు తలక్రిందులైనచో మీరు మీ ఒంటెను తీసుకొని మదీనాకు సాధ్యమయ్యే విధంగా చేరుకోండి. అక్కడ మీరు మా సోదరులు మరియు బంధువులను పొందుతారు, వారు ప్రేమ మరియు నిష్కపటతలో మా కంటే తక్కువ కాదు. అయితే, ఈ ప్రయాణంలో తమకు యుద్ధం చేయవలసి వస్తుందని వారికి తెలియక, వారు మాతో కలిసి రాలేదు. లేకపోతే, వారు ఎప్పుడూ వెనుకబడి ఉండేవారు కాదు. వారు ఇక్కడి పరిస్థితులను గురించి తెలుసుకున్నప్పుడు, వారు మిమ్మల్ని రక్షించడానికి తమ ప్రాణాలను అర్పించడం కోసం ముందుకు వస్తారు. "

"ఇది సఅద్ యొక్క ఉద్వేగభరితమైన చిత్తశుద్ధి, ఇది ఏ సందర్భంలోనైనా ప్రశంసించదగినదే అయితే అల్లాహ్ యొక్క ప్రవక్తా ఎప్పుడైనా యుద్ధరంగం నుండి పారిపోతారని ఊహించగలరా?. ఇలా ఎన్నడు జరుగదు. అలాగే, హునైన్ యుద్ధ మైదానంలో, ముస్లింల 12,000 మంది సైన్యం చెల్లా చెదురైనది. అయినా కూడ ఈ దైవిక ఐక్యత కేంద్రం (అంటే, మహా ప్రవక్త (స) ) ఒక్క అంగుళం కూడా కదలలేదు. ఏది ఏమైనా, శిభిరాన్ని సిద్ధం చేసి, సఅద్ రజి మరికొంత మంది అన్సార్‌లతో కలిసి దానిని చుట్టు కాపలాగా ఉన్నారు. మహా ప్రవక్త హజ్రత్ అబూ బకర్ రజితో కలిసి ఆ శిభిరంలోనే రాత్రిని గడిపారు. మరొక కథనం ప్రకారం, హజ్రత్ అబూ బకర్ రజి రాత్రంతా మహా ప్రవక్త (స) ప్రక్కన పొదిగిన కత్తితో కాపలాగా నిలబడ్డాడు. రాత్రంతా ఏడుస్తూ, విలపిస్తూ, మహా ప్రవక్త (స) అల్లాహ్ ముందు ప్రార్థించారు. మొత్తం సైన్యంలో, రాత్రంతా మేల్కొని ఉన్న వారు మహా ప్రవక్త (స) ఒక్కరే అని మాత్రమే అని వ్రాయబడింది. మిగిలిన వారు వంతుల వారిగా కొంత విశ్రాంతి తీసుకోగలిగారు. (సీరత్ ఖతమున్-నబియ్యీన్, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ , పుట. 357, 1996 ఎడిషన్) (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ ఫి సిరత్ ఖైర్ అల్-'ఇబాద్, వాల్యూం. 11 బీరుత్ : దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 1993, పేజి 398)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "వారు బదర్ మైదానానికి చేరుకున్నప్పుడు, సహచరులు ఒక ఎత్తైన ప్రాంతాన్ని తయారు చేసి, మహా ప్రవక్త (స) ను అక్కడ కూర్చోమని కోరారూ తరువాత అత్యంత వేగవంతముగా పరుగెత్తే ఒంటె ఎవరి వద్ద ఉందో తెలుసుకోవడానికి వారు తమలో తాము చర్చించుకున్నారు. ఆ విధంగా, వారు అత్యంత వేగవంతమైన ఒంటెను తీసుకువచ్చి మహా ప్రవక్త (స) సమీపంలో కట్టివేశారు. ఇది చూసిన దైవ ప్రవక్త (స) ఇలా అడిగారు: 'ఇదంతా ఏమిటి?' అందుకు వారు ఇలా అన్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము తక్కువ సంఖ్యలో ఉన్నాము మరియు శత్రువులు మన కంటే ఎక్కువగా ఉన్నారు. మేమందరం ఇక్కడే బలైపోతామని మేము భయపడుతున్నాము. మేము మా జీవితాల గురించి చింతించము, ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు ఎటువంటి బాధను అనుభవించకూడదని మేము చింతిస్తున్నాము. మేమందరం చనిపోతే, అది ఇస్లాంను కొంచెం కూడా ప్రభావితం చేయదు, అయితే, ఇస్లాం యొక్క భవిష్యత్తు మీపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మీ రక్షణ కోసం మార్గాలను నిర్ధారించడం మాకు చాలా ముఖ్యం.

ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము మీ రక్షణ కోసం అబూబకర్ రజిను నియమించాము మరియు మీ దగ్గర వేగవంతమైన ఒంటెను కట్టివేశాము. ఒకవేళ మేమందరం ఒక్కొక్కటిగా చంపబడు సమయం వచ్చినచో , అప్పుడు, ఓ అల్లాహ్

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

ప్రవక్తా! ఈ ఒంటె ఇక్కడ ఉంది, దీని ద్వారా మీరు మదీనాకు చేరుకోవడానికి ప్రయత్నించండి. మా సోదరులు కొందరు అక్కడ ఉన్నారు, యుద్ధం జరుగుతుందని వారికి తెలియదు. తెలిసి ఉంటే మాతో పాటు బయలుదేరి ఉండేవారు. మీరు వారి వద్దకు చేరుకోండి. వారు మిమ్మల్ని రక్షిస్తారు మరియు మిమ్ములను శత్రువుల నుండి కాపాడుతారు. (బానీ-ఎ-సిల్సిలాహ్ అహ్మదియా కోయి నయా దీన్ నహి లాయే, అన్వర్ అల్-'ఉలుమ్, వాల్యూం. 15, పేజీలు. 244-245) ఏది ఏమైనప్పటికీ, మహా ప్రవక్త దీనిని అంగీకరించలేదు, అంగీకరించరు కూడ. కానీ ఇది సహచరుల ప్రేమ మరియు అభిమానం.

దీని గురించి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "హజ్రత్ అలీ రజి ఒకసారి ఇలా అన్నారు: 'సహచరులలో అత్యంత ధైర్యవంతులు మరియు వీరులు హజ్రత్ అబూ బకర్ రజి' . బదర్ యుద్ధంలో, మహా ప్రవక్త (స) కోసం ప్రత్యేక శిభిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు, కాపాలాగా ఎవరు ఉంటారు? మహా ప్రవక్త (స) కు రక్షణగా ఎవరిని నియమించాలి? అనే ప్రశ్న తలెత్తింది. అందుకు హజ్రత్ అబూ బకర్ రజి ఒరలో నుండి ఖడ్గాన్ని తీసి లేచి నిలబడ్డాడు. ఆ అత్యంత సున్నితమైన సమయంలో, హజ్రత్ అబూ బకర్ రజి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించడానికి అత్యంత ధైర్యం మరియు సహాసంతో ముందుకు వచ్చారు. (తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 7, పేజీలు. 364-265)

ఏదిఏమైనప్పటికీ, మరుసటి రోజు ఉదయం, ఖురైషులు తమ శిబిరాల నుండి ముందుకు వచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసినప్పుడు ఇలా ప్రార్థించారు: "ఓ అల్లాహ్! ఖురైష్‌లు తమ అహంకారంతో మరియు గర్వంతో నీతో మరియు నీ ప్రవక్తను తిరస్కరిస్తూ యుద్ధం చేయడానికి ఇక్కడికి వచ్చారు. కావున నీవు నాకు ఇచ్చిన నీ సహాయ వాగ్దానాన్ని నెరవేర్చుము. ఈ రోజు వారిని నాశనం చేయుము.

విగ్రహారాధకులలో ఉత్బా బిన్ రబియా ఎర్ర ఒంటెపై స్వారి చేస్తూ అటు ఇటు తిరగడాన్ని మహా ప్రవక్తా (స) చూశారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "వారిలో ఎవరి నుండి ఏదైనా మంచిని ఆశించగలిగితే, అది ఎర్ర ఒంటెపై స్వారీ చేసే వ్యక్తినుండే. అతను చెప్పేది అంగీకరిస్తే, వారు సరైన మార్గంలో నడిపించబడతారు.

ముస్లింలు కట్టిన నీతి తొట్టెలో నుండి అవిశ్వాసులు తాగిన సంఘటన ఉంది. ముస్లింలు నీటిపై నియంత్రణ కలిగి ఉన్నప్పటికీ, ఖురైషులు బదర్ మైదానంలోకి దిగినప్పుడు, అవిశ్వాసులు ముస్లింల నీటి తొట్టె నుండి నీరు తాగడం ప్రారంభించారు. అవిశ్వాసులలో హకీమ్ బిన్ హిజామ్ కూడా ఉన్నాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం వారిని నీటిని తాగడానికి అనుమతించారు. ఆ రోజు, నీటి తొట్టె నుండి తాగిన ప్రతి ఒక్క వ్యక్తి చంపబడ్డాడు, కాని హకీమ్ బిన్ హిజామ్ తప్ప . అతడు తరువాత ఇస్లాం స్వీకరించాడు. ఇకపై అతను ప్రమాణం చేసినప్పుడల్లా, "బదర్ రోజున నన్ను రక్షించిన దైవం పై ప్రమాణం చేస్తున్నాను" అని చెప్పేవాడు. (ఇబ్న్ హిషామ్, సిరత్ ఇబ్న్ హిషామ్ ప్రచురణ దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 2001, పేజి 424).

యుద్ధానికి వరుసలను సరి చేయు ఆంశంను గూర్చి ఇలా గలదు: ఖురైషులు రాకముందే మహా ప్రవక్త (స) సహచరులను యుద్ధానికి వరుసలలో నిలబెట్టుచున్నారు. మహా ప్రవక్త (స) ఒక బాణం సహాయంతో వరుసలను పరి చేస్తున్నారు. దాని ద్వారా హుజూర్ (స) ముందుకు కదలమని లేదా వెనుకకు అడుగు వేయమని సంజ్ఞ చేస్తున్నారు. , అలా వరుసలు సక్రమంగా ఏర్పడ్డాయి. ఆ తరువాత మహా ప్రవక్త (స) ఒక పతాకమును హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమర్ రజికు అందజేయగా, హుజూర్ (స) ఆ పతాకమును ఎక్కడ ఉండాలని సూచించారో వారు రజి ఆ పతాకమును అక్కడే నాటినారు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వరుసలు పరిశీలించి చూశారు. ఆ సమయంలో హుజూర (స) ముఖము పశ్చిమం వైపు ఉన్నది. (సుబుల్ అల్-హుదా వ అల్-రషద్ ఢికర్ ఘజ్వత్ బదర్, వాల్యూం. 4 ప్రచురణ దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 1993 పేజి. 33)

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వరుసలను సరి చేస్తున్నప్పుడు, హజ్రత్ సువాద్ బిన్ ఘజియాహ్ రజికు సంబంధించిన ఒక అసాధారణ సంఘటన చోటు చేసుకున్నది. ఈ సంఘటన మహా ప్రవక్త (స) పట్ల వారికి ఉన్నటు వంటి ప్రేమ ను మరియు అభిమానమును తెల్పుతుంది. బద్ర్ యుద్ధంలో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వరుసలను సరి చేస్తున్న క్రమంలో సువాద్ బిన్ ఘజియాహ్ ముందు నుండి వెళ్ళుచుండగా వారు రజి వరుసలోని క్రమం కంటే కొంచం ముందుకు వచ్చినట్లు కనిపించింది. మహా ప్రవక్త (స) వారి కడుపుపై బాణంతో నొక్కి ఇలా అన్నారు: "ఓ సువాద్! వరుసలోకి వెళ్ళుము." హజ్రత్ సువద్రా ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు నాకు బాధను కలిగించారు. సర్వశక్తిమంతుడైన అల్లా న్యాయాన్ని మరియు సమత్వాన్ని నిలబెట్టడం కోసం మిమ్ములను నియమించాడు. మీరు నా కడుపుపై బాణంతో కొట్టారు. కావున నేను ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నాను. అందుకు మహా ప్రవక్త (స) తమ శరీరంపై నుండి చొక్కాను ఎత్తి, "మీ ప్రతీకారం తీర్చుకోండి" అని అన్నారు. హజ్రత్ సువాద్ రజి మహా ప్రవక్తను కౌగిలించుకుని, హుజూర్ (స) శరీరాన్ని ముద్దాడటం ప్రారంభించాడు. మహా ప్రవక్త (స) ఇలా అన్నారు: "ఓ సువాద్! ఎందుకు ఇలా చేసావు?" హజ్రత్ సువాద్ రజి ! ఇలా సమాధానం ఇచ్చారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! ఇదే సమయమని మీరు చూడవచ్చు (అంటే, ఇది యుద్ధానికి సమయం). నేను బ్రతుకుతానో లేదో నాకు తెలియదు. నా చివరి క్షణాలు నా శరీరం మీ శుభప్రదమైన శరీరాన్ని తాకేలా గడపాలని నేను కోరుకున్నాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శుభములు కలగాలని దుఆలు చేశారు.

(సీరతుల్ హల్బియా, బాబ్ జికర్ మఘాజియా సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 2, పుట 220-221, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) . ఇవి సంపూర్ణ ప్రేమ మరియు భక్తికి సంబంధించిన సంఘటనలు. మిగిలిన సంఘటనలు తదుపరి జుమా ప్రసంగంలో వివరించబడతాయి, ఇన్షా అల్లాహ్.

ఇప్పుడు నేను మరణించిన కొంతమంది సభ్యుల విశిష్టతలను గూర్చి ప్రస్తావించాలను కుంటున్నాను, వారిలో మొదటి వ్యక్తి గౌరవనీయులైన ఖారీ ముహమ్మద్ ఆషిక్ సాహిబ్, వారు జామియా అహ్మదీయాలో లెక్చరర్‌గా ఉన్నారు మరియు మదర్సతుల్ హిఫ్జ్‌కి ప్రిన్సిపాల్‌గా కొనసాగారు 85 ఏళ్ల వయసులో వారు ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. సర్వశక్తిమంతుడైన అల్లా దయతో వారు ఒక మూసీ. పవిత్ర ఖురాన్ జ్ఞాపకార్థం మరియు దాని సరైన పఠనాన్ని నేర్చుకున్న తరువాత, వారు అహ్మదీయత్‌ను అంగీకరించే ముందు పాకిస్తాన్‌లోని వివిధ ప్రదేశాలలో అహ్లే-ఎ-హదీస్ యొక్క వివిధ మదర్సాలలో బోధించాడు. వారు తమ ఇష్టానుసారం అహ్మదీయత్‌ను స్వీకరించారు. బైఅత్ చేయడానికి ముందు, ఖారీ ఆషిక్ సాహిబ్ అహ్లె-ఎ-హదీత్ తెగకు చెందినవాడు. ఖారీ సాహిబ్ తన స్వంత జీవితం గురించిఒక పుస్తకాన్ని వ్రాసుకున్నారు. అందులో వారు ఇలా పేర్కొన్నారు: "1957లో, నేను కరాచీలో నివసించినప్పుడు, నాకు కొంతమంది ఉలమాలతో స్నేహముండేది. వారితో నేను సంభాషించేవాడిని మరియు తరచూ వారి వద్దకు వెళ్లేవాడిని. అక్కడ, నేను వార్తాపత్రిక చదువుతుండేవాడిని మరియు కొంతమంది పండితులతో చర్చలు జరిగేవి. ఒకరోజు, నేను అక్కడ కూర్చుని వార్తాపత్రిక చదువుతుండగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పుస్తకాన్ని అధ్యయనం చేస్తున్న ఒక వ్యక్తి 'ఇది చాలా అద్భుతంగా ఉంది." అని అన్నాడు. అందుకు నేను సోదరుడా! అందులో ఉన్న అంతటి అద్భుతం ఏమిటి? అని అడిగాను. అందుకు అతను 'కొన్ని ఖురాన్ వాక్యాలను రద్దు చేయవచ్చని మా పండితులు నమ్ముతారు, అయితే మీర్జా గులాం అహ్మద్ ఖాదియానీ సాహిబ్ పవిత్ర ఖురాన్‌లోని ఒక్క అక్షరం కూడా రద్దు చేయలేనిదని చెబుతున్నారు. " అప్పుడు, ఖారి సాహెబ్ ఇలా పేర్కొన్నారు. అతని మాటలు విన్న తరువాత నాలో అన్వేషణ ప్రారంభమైనది. వారు సత్యవంతులా? అసత్యవంతులా? తెలుసుకోవాలనిపించింది. ఆ తరువాత వారు వ్రాసిన ఆత్మకథలో, ఇలా వ్రాసుకున్నారు. ఒకరోజు, అహ్మదీయత్ గురించి మరింత తెలుసుకోవడానికి, నేను ప్రార్థనల తర్వాత కరాచీలోని అహ్మదీయా హాల్‌కి వెళ్లాను, అక్కడ నేను ఒక అహ్మదీని కలిశాను. మాకు నమ్మక భేదాలు ఉన్న కొన్ని విషయాల గురించి మరింత సమాచారం పొందాలనుకుంటున్నాను మరియు నాకు మార్గనిర్దేశం చేయడంలో సహాయం చేయమని అభ్యర్థించాను. అక్కడ ఎవరో కూర్చొని నన్ను అహ్మదీయ హాలు నుండి తన ఇంటికి తీసుకెళ్లారు. అతను నాకు చదవడానికి కొన్ని పుస్తకాలు ఇచ్చాడు మరియు నేను వాటిని అధ్యయనం చేసాను మరియు ఇది ఇస్లాం ధర్మానికి అనుగుణంగా ఉందని నా పండిత స్నేహితులలో ఒకరికి కూడా ఒక పుస్తకాన్ని

చూపించాను. మౌల్వీ ఇలా అన్నాడు, 'మీది చాలా సరళమైన స్వభావం మీకు తెలియదు, కాబట్టి మీర్జా సాహిబ్ తన చిన్న పుస్తకాలలో ఇస్లాం ప్రకారం విషయాలను వ్రాసారు. పైగా ఇవి వారు ఆరంభ కాలంలో వ్రాసిన పుస్తకాలు. మీర్జా సాహిబ్ తరువాత వ్రాసిన సుదీర్ఘమైన పుస్తకాలలో, అతను తప్పుడు ఆలోచనలు మరియు నమ్మకాలను వ్రాసాడు. ఏది ఏమైనప్పటికీ, బరాహిన్-ఎ-అహ్మదీయా ప్రారంభంలోనే వ్రాయబడింది . మరియు ఇతర పుస్తకాల వలె ఇస్లాం ప్రకారం ఖచ్చితంగా వ్రాయబడింది. ఏది ఏమైనప్పటికీ, ఖారీ సాహిబ్ తన పరిచయస్తుని వద్దకు తిరిగి వచ్చి సుదీర్ఘమైన పుస్తకాన్ని అడిగాడు, అందుకు వారు ఆ పుస్తకాలను ఇవ్వడానికి కొన్ని సాకులను చెప్పి ఆ పుస్తకాన్ని ఇవ్వలేదు. నిజానికి హజ్రత్ మసీహ్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాం పుస్తకాలలో ఏ పుస్తకంలో ఎలాంటి భిన్న సిద్ధాంతాలు లేవు. మొదటి పుస్తకాలు గాని తరువాత వ్రాసిన పుస్తకాలలో గాని. పుస్తకాలు ఇవ్వకపోవడానికి ఆ అహ్మదీకి కారణమేమిటో సర్వశక్తిమంతుడైన అల్లాకు బాగా తెలుసు. అలా అతనితో ఖారీ సాహిబ్సంబంధాలు కోల్పోయాడు. అప్పుడు, ఖారీ సాహిబ్ యొక్క ఆత్మకథ ప్రకారం, దేవుని ప్రత్యేక శాసనం అతని హృదయంలో ఒక నిర్దిష్ట అభిరుచిని సృష్టించింది మరియు ఖారీ సాహిబ్ వివిధ సందర్భాలలో రబ్వాను సందర్శించాడు మరియు స్థానిక అహ్మదీయులతో సన్నిహితంగా ఉన్నాడు. అతను కూడా ప్రార్థన కొనసాగించాడు మరియు ఈ ప్రార్థనా స్థితిలోనే అతను చాలా కలలు చూశాడు. ఈ కలలలో ఒకటి:. ఇస్మహు సౌతస్సమా జాఅల్ మసీహ్ జా అల్ మసీహ్ "ఆకాశము యొక్క పిలుపు వినండిబీ మెస్సీయ వచ్చాడు!"
ఖారీ సాహిబ్ ఇలా అంటాడు, "ఆ సమయంలో, ఈ మాటలు నా దృష్టిని అహ్మదీయత్ వైపు మళ్లించలేదు, అయితే, అహ్మదీ అయిన తర్వాత, ఆ కలలు నెరవేరాయని నేను గ్రహించాను." అతను చూసిన ఎన్నో కలల్లో ఇది కూడా ఒకటి. ఖారీ సాహిబ్ ఇలా వ్రాశాడు, "నేను నా జీవితాన్ని తిరిగి చూసుకున్నప్పుడు, నా దృష్టిని నిరంతరం అహ్మదీయత్ వైపు మళ్లించడం మరియు నాకు మార్గదర్శకత్వం లభించడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయ తప్ప మరొకటి కాదని నేను గ్రహించాను."

"నేను ఆ సమయంలో లాహోర్‌లో సేవ చేస్తున్న మిషనరీ అయిన షేక్ అబ్దుల్ ఖాదిర్ సౌదాగర్మల్ సాహిబ్‌ను మజ్లిస్ అన్సరుల్లా యొక్క ఇజ్తెమా సమావేశంలో కలిశాను" అని వ్రాశాడు. అతను ఇలా అంటాడు, "ఇజ్తేమా యొక్క మొదటి రోజు (ఆ సమయంలో అతను ఇంకా బైఅత్ చేయలేదు) నేను అన్ని కార్యక్రమాలకు హాజరయ్యాను. ఇజ్తేమా యొక్క రెండవ లేదా మూడవ రోజున, నేను బైఅత్ చేయాలనుకుంటున్నాను. అందుకే, మేము ఇస్లాహ్-ఓ-ఇర్షాద్ మర్కజియా కార్యాలయానికి వెళ్ళాము, అక్కడ నేను బైఅత్ ఫారమ్‌ను పూర్తి చేసాను మరియు ఆ విధంగా అహ్మదీయత్ వెలుగుతో జ్ఞానోదయం పొందాను. (మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 11-22, జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

అహ్మదీయత్‌ను అంగీకరించిన తర్వాత, వారు అనేక పరీక్షలను ఎదుర్కోవలసి వచ్చింది, వారి అహ్మదీయేతర విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల నుండి ఒత్తిడి మరింత పెరిగింది, వారు ఖారి సాహెబ్‌ను అనేక ప్రలోభాలకు గురిచేసి, కష్టాలను కూడా కలిగించి వారిని తిరిగి ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు. ఖారీ సాహిబ్ ఇలా అన్నారు, "అహ్మదీయత్‌ను అంగీకరించిన తర్వాత, నేను ఈ మార్గంలో చాలా కష్టాలను ఎదుర్కొన్నాను, అయినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లా నన్ను స్థిరంగా ఉంచాడు మరియు అతను బోధించిన మార్గంలో నేను నడుస్తూనే ఉన్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గదర్శకత్వం అక్కడ ఉంది, అందుకే ఏ ప్రాపంచిక ప్రలోభాలు నన్ను నిజమైన మార్గం నుండి దూరం చేయలేదు. నన్ను అహ్మదీయ జమాత్‌కి దూరం చేసి, అహ్లే-ఎ-హదీస్‌లోకి రప్పించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి, అయితే, అల్లాహ్ దయతో, వారు గొప్ప ప్రయత్నాలు చేసినప్పటికీ, విశ్వాసం కారణంగా నన్ను వెనక్కి రప్పించడానికి వారు ప్రయత్నించి విఫలమయ్యారు. నేను సాధించిన విశ్వాసం.ఇది " (మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 27, జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

ముగ్గురు పిల్లలను కలిగి ఉన్న వితంతువును వారు వివాహం చేసుకున్నాడు. ఆమెతో పాటు ఒక కూతురు కూడా ఉంది. జమాత్‌కు ఆయన చేసిన సేవలకు సంబంధించి, "నేను ఒకరోజు మసీదులో సూఫీ ఖుదా బక్ష్ జిర్వీ సాహిబ్‌ని కలిశాను మరియు ఆ సమయంలో వక్ఫ్-ఎ-జాదిద్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న హజ్రత్ మీర్జా తాహిర్ అహ్మద్ర్ పంపినట్లు అతను నాకు చెప్పాడు. నన్ను రబ్వాకు తీసుకెళ్ళమని అతనికి సందేశం." వారు ఆ సమయానికి బైఅత్ చేశారు. వారు ఇలా అన్నారు. "నేను వారి వద్దకు వెళ్ళినప్పుడు, వారు మొదట నా పవిత్ర ఖురాన్ పఠనాన్ని విన్నారు మరియు వక్ఫ్-ఎ-జాదిద్ యొక్క ముఅల్లిమిన్‌కు సరైన నియమాలతో పాటు పవిత్ర ఖురాన్ పఠనాన్ని నేర్పించే బాధ్యతను నాకు అప్పగించారు. వక్ఫ్-ఎ-జాదిద్‌లో నా బస ఏర్పాటు చేశారు. . ఇది 1964లో జరిగింది.(మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 27-28, జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

వారు జనవరి 1965లో అధికారికంగా వక్ఫ్-ఎ-జాదిద్ కింద ముఅల్లిమ్‌గా నియమితుడయ్యాడని వారు చెప్పారు. ఆ సమయంలో, జామియా అహ్మదీయా యొక్క చివరి సంవత్సరం విద్యార్థులు వక్ఫ్-ఎ-జాదిద్ కార్యాలయంలో చదువుకోవడానికి వారి వద్దకు వచ్చేవారు. పవిత్ర ఖురాన్. తరువాత, ఆ సమయంలో జామియా అహ్మదీయా ప్రిన్సిపాల్‌గా ఉన్న గౌరవనీయులైన మీర్ దావూద్ అహ్మద్ సాహిబ్ అభ్యర్థన మేరకు, ఖారీ సాహిబ్ జామియా అహ్మదీయాలో బోధన ప్రారంభించాడు. జామియాతో పాటు, అతను జమాత్ కళాశాల అయిన నుస్రత్ గర్ల్స్ కాలేజీలో కూడా బోధించాడు, అదే సమయంలో పర్దా అవసరాలను గమనించారు. (మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 35-36, జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

జనవరి 1969లో, హాఫీజ్ క్లాస్‌కు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న హాఫీజ్ షఫీక్ సాహిబ్ మరణించారు, కాబట్టి జామియా ప్రిన్సిపాల్ మీర్ దావూద్ అహ్మద్ సాహిబ్ హాఫీజ్ సాహిబ్‌ను తరగతికి బోధించమని అడిగారు. ఆ రోజుల్లో మస్జిద్ ముబారక్‌లో ఈ తరగతి బోధించేవారు. బాలురు మసీదులో కూర్చొని పవిత్ర ఖురాన్‌ను జ్ఞాపకం చేసుకుంటారని నాకు గుర్తుంది. అప్పుడు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఆ రహ్మ కూడా ఖారీ సాహిబ్‌ను హాఫీజ్ తరగతికి నియమించారు. వారు అంగీకరించారు. మరియు హాఫీజ్ తరగతికి కూడా బోధిస్తూ వక్ఫ్-ఎ-జాదిద్‌లో బోధించడం కొనసాగిస్తానని కూడా రాశారు. అందువల్ల, 11 జూన్ 1969న వారు అధికారికంగా హాఫీజ్ తరగతికి నియమించబడ్డారు. (మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 40-41 జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

వారు 1998లో పదవీ విరమణ చేశారు .(మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 52 జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013).

అయినప్పటికీ, వారు 2019 వరకు మదార్సతుల్ హిఫ్జ్ మరియు మదార్సతుజ్ జాఫర్‌లలో బోధన కొనసాగించారు. జల్సా సలానా 1964 యొక్క శుభ సందర్భంలో, వారు మొదటిసారిగా జల్సా సలానాలో పవిత్ర ఖురాన్‌ను పఠించే అవకాశాన్ని పొందారు.

ఖారీ సాహిబ్ ఫిబ్రవరి 1965లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఅ రహ్మను కలిసే గౌరవాన్ని పొందారని రాశారు. ఈ చారిత్రాత్మక సమావేశానికి సంబంధించి, వారు ఇలా తెలిపారు. "నాకు కరచాలనం చేసే అవకాశం వచ్చింది మరియు ఇది నా జీవితాన్ని మార్చే క్షణం. ప్రయివేట్ సెక్రటరీ నన్ను హుజూర్‌కి పరిచయం చేసి, 'ఇతను ఇటీవల అహ్మదీయత్‌గా మారిన ఖారీ ముహమ్మద్ ఆషిక్ సాహిబ్' అని చెప్పాడు. వారు నన్ను పరిచయం చేస్తున్నప్పుడు, హుజూర్ నన్ను చాలా ప్రేమగా చూస్తున్నారు మరియు అదే సమయంలో నేను కూడా హుజూర్ ను చూస్తూన్నాను. వారి శుభప్రదమైన చేతిని పట్టుకుని హుజూర్‌ను చూస్తున్నాను." (మేరీ దస్తాన్ మార్బహ్ హాఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 28-30, జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

15 సంవత్సరాల పాటు, ఖరీ సాహిబ్‌కు రంజాన్ మాసాల్లో ముబారక్ మసీదులో తారావిహ్ ప్రార్థనకు నాయకత్వం వహించే బాధ్యతను అప్పగించారు.

మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ సాహిబ్, నాజిర్ ఇస్లాహ్-ఓ-ఇర్షాద్ మర్కజియా, ఒకసారి నాతో తహజ్జుద్ మరియు తరావిహ్ నమాజులకు నాయకత్వం వహించే బాధ్యత నీకు అప్పగించబడటానికి కారణం హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఅ మీ పవిత్ర ఖురాన్ పఠనాన్ని ఇష్టపడడం అని తెలిపారు. (మేరీ దస్తాన్ మార్ఫుహ్ హఫీజ్ మస్రూర్ అహ్మద్ వా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, పేజీలు. 35-37, జియా అల్-ఇస్లాం ప్రెస్, , జనవరి 2013)

వారికి నేటికి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చాలా మంది విద్యార్థులు ఉన్నారు. వారు వారిని గురించి మరియు వారి లక్షణాలు మరియు జ్ఞానం నుండి ఎలా ప్రయోజనం పొందారు అనే లేఖలను కూడా నాకు పంపారు. సర్వశక్తిమంతుడైన అల్లా మరణించిన వ్యక్తి యొక్క స్థాయిని పెంచి, వారు సంతానంవారు కోరుకున్నట్లుగా ఉండాలని ప్రార్థన మరియు చిత్తశుద్ధిని కూడా అలవర్చుకునేలా చేయాలని దుఆ చేయండి.

తదుపరి ప్రస్తావన నూర్-ఉల్-దిన్ అల్-హుస్నీ సాహిబ్, వారు సిరియాలోని అహ్మదీయ జమాఅత్‌లో దీర్ఘకాల సభ్యుడు మరియు ప్రస్తుతం సౌదీ అరేబియాలో నివసిస్తున్నాడు. చాలా సంవత్సరాలు, వారు అహ్మదీ అయిన కారణంగా సౌదీ అరేబియాలో ఖైదు చేయబడ్డాడు. వారు అనారోగ్యాలు మరియు వారు అనేక కష్టాను భరించారు. అయినప్పటికి వారు తమ విశ్వాసం మీద స్థిరంగా ఉన్నారు మరియు వారు 82 సంవత్సరాల వయస్సులో మే 25 న జైలులో ఉండగానే మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

వారి తండ్రి అల్ హాజ్ అబ్దుర్రహూఫ్ హుస్నీ గారు 1938లో బైఅత్ చేశాడు. సిరియాలోని జమాత్ మాజీ అమీర్ దివంగత మునీర్ అల్-హుస్నీ సాహిబ్, నూర్-ఉల్-దిన్ అల్-కి పెదనాన్న. వారు బాల్యం నుండి ఇస్లామిక్ నైతికత మరియు సంప్రదాయాలు మరియు ఖిలాఫత్ పట్ల ప్రేమతో నిండిన వాతావరణంలో పెరిగారు. మృతుడు 13 లేదా 14 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వారి తండ్రి మరణించాడు. కావున వారు గౌరవనీయమైన మునీర్ అల్-హుస్నీ సాహిబ్‌తో చాలా సమయం గడిపాడు మరియు వారి నుండి జమాత్ గురించి చాలా నేర్చుకున్నాడు. 1955లో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి దమాస్కస్‌ని సందర్శించినప్పుడు, వారి మేనమామ బదర్-ఉల్-దిన్ అల్-హుస్నీ సాహిబ్ ఇంట్లో బస చేశారు. ఆ రోజుల్లో, వీరు హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ముందు పవిత్ర ఖురాన్ పఠించే అవకాశం కూడా పొందారు. వారు కమం తప్పకుండా జుమా ప్రసంగాలను వినేవారు. ముఖ్యంగా సోమ, గురువారాల్లో. పవిత్ర ఖురాన్ పఠనం పట్ల వారికి మక్కువ ఎక్కువ.వారు ఒక్క తహజ్జుద్ నమాజును కూడా కోల్పోలేదు. జైలులో తన చివరి క్షణాల వరకు కూడా, వారు తన విశ్వాసంపై స్థిరంగా ఉండి, జమాత్‌తో అనుబంధంగా ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం త్వరలో వస్తుందని అతనికి పూర్తి నమ్మకం ఉంది. జైలులో తనను కలిసే ప్రతి ఒక్కరితో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఉండేవారు. వారి భార్య అహ్మదీ కాదు, అయినప్పటికీ, ఆమె తన భర్తకు విధేయురాలిగా ఉండి, వారు జైలులో ఉన్న కాలంలో చాలా త్యాగాలు చేసింది. వారికి ముగ్గురు కుమారులు, అబ్దుల్ రౌఫ్ అల్-హుస్ని సాహిబ్, ముహమ్మద్ మాజ్ అల్-హుస్ని మరియు ఫవాజ్ అల్-హుస్ని అలాగే ఒక కుమార్తె, జైనాబ్ అల్-హుస్ని. వారు చాలా మంది మనవరాళ్లను విడిచిపెట్టారు మరియు సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, వారందరూ నిజాయితీగల అహ్మదీలు.

వారి కుమారుడు మాజ్ అల్-హుస్ని సాహిబ్ ఇలా వ్రాసారు, "మా నాన్న మేమమందరం తోబుట్టువులము పూర్తిగా సంతృప్తి చెంది జమాత్‌లోకి ప్రవేశించాలని కోరుకునేవారు మరియు అన్ని ప్రశంసలు అల్లాహ్‌కే చెందుతాయి. మేము పూర్తి విశ్వాసంతో బైఅత్ చేసాము. వారు సౌదీ అరేబియాలో ఉన్నప్పుడు, వారు జమాత్ కోసం శోధించారు. మరియు చివరికి వారు దివంగత హాషీమ్ సాహిబ్ ను కలిశారు. వారు వారితో అనుబంధాన్ని కలిగి ఉన్నారు. మరియు తమచివరి శ్వాస వరకు, జమాత్ పనిలో నిమగ్నమై ఉన్నారు. వారు చాలా దయగలవారు మరియు హృదయపూర్వకంగా ఉంటారు. మరియు వారు ఎల్లప్పుడూ ఇతరులకు సహాయం చేయాలనుకుంటున్నారు.

వారు ఇంకా ఇలా వ్రాసారు "2019 లో, వారిని పిలిపించారు మరియు జైలులో పెట్టారు. చాలా ప్రయత్నం మరియు పోరాటం తరువాత, చివరికి మా నాన్న అహ్మదీ అయినందుకు మరియు సోషల్ మీడియాలో తబ్లీగ్ చేసినందుకు జైలు పాలయ్యారని మేము తెలుసుకున్నాము. రెండు సంవత్సరాలు, మేము వారిని జైలు నుండి విడుదల చేయడానికి అన్ని ప్రయత్నాలు చేసాము మరియు చాలా మంది న్యాయవాదుల సహాయం కోరాము. వారు వారి విడుదల కోసం తీర్పును కూడా ఆమోదించారు మరియు వారు జైలు నుండి బయటకు వచ్చారు, అయితే కొద్ది గంటల తర్వాత, పోలీసులు వారిని పిలిచి, పోలీస్ స్టేషన్‌కు రమ్మని చెప్పారు, అక్కడ వారు వారిని మరోసారి అరెస్టు చేశారు. ఈసారి, వారిని మునుపటి కంటే ఎక్కువ కష్టాలను భరించేలా చేసారు. ఎవరినీ కలవడానికి వీలు లేదని, ఎవరితోనూ ఫోన్‌లో మాట్లాడేందుకు కూడా అనుమతించలేదన్నారు. వారి వృద్ధాప్యం కారణంగా, వారి ఆరోగ్యం చాలా బలహీనంగా ఉన్నందున తరచుగా ఆసుపత్రికి వెళ్లేవారు, కానీ అప్పుడు కూడా వారు తన కుటుంబ సభ్యులను కలవలేకపోయారు.

కెనడాలో నివసిస్తున్న అతని పెద్ద కుమారుడు అబ్దుల్ రౌఫ్ అల్-హుస్నీ, జమాత్‌తో తనకు ఎంతో చిత్తశుద్ధి మరియు విధేయతతో కూడిన బంధం ఉందని చెప్పారు. వారు తన నమ్మకాలపై చాలా దృఢంగా ఉన్నారు. మరియు వారు తన ఆరాధనను మరియు చిత్తశుద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంకా కొన్ని వివరాలను ప్రస్తావిస్తూ, 2016లో తాను జైలుకెళ్లినప్పుడు నిరాహారదీక్ష చేశానని, జైలులో ఎన్నో కష్టాలు పడాల్సి వస్తుందని తెలిసినా కూడా నిరాహార దీక్ష విరమించలేదని రాశారు. జైలు అధికారి వారికి నీరు అందించినప్పుడు, వారు ఉపవాసం ఉన్నానని చెప్పారు. అప్పుడు వారు అసర్ ప్రార్థన చేయడానికి అనుమతిని కోరారు మరియు అధికారి వారికి అనుమతి ఇచ్చాడు. అప్పుడు వారు అతని ముందు నమాజ్ చేసారు, దానిపై జైలు అధికారి మేము చేసినట్లుగానే నీవు నమాజ్ చేశావు కదా! అని వ్యాఖ్యానించాడు. ఏది ఏమైనప్పటికీ, ఇది అతనిపై అంత ప్రభావాన్ని చూపింది, అతను ఆ సమయంలో అతన్ని విడుదల చేశాడు. తరువాత, డిసెంబర్ 2019 లో, పోలీసులు వారికి కారణం చెప్పకుండా వారిని మళ్లీ అరెస్టు చేశారు వారు జైలులో ఉండగానే మరణించాడు. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి క్షమాపణ మరియు దయను ప్రసాదించి వారి స్థాయిని పెంచును గాక. సర్వశక్తిమంతుడైన అల్లా వారి సంతానం కూడా వారి మంచి పనులు మరియు లక్షణాలను అలవర్చుకునేలా చేయుగాక. జుమా నమాజ్ తర్వాత, నేను వారి అంత్యక్రియల ప్రార్థనలను చదివిస్తాను.

---

(1వ పేజీ తరువాత) నిర్ధారిస్తున్నారు.

ఈ వాక్యపు (2)వ అర్థం ఏమిటనగా, ఆ పరదా కూడ వేరొక పరదా వెనకాల ఉన్నది. అనగా నీ మధ్యలో మరియు వారి మధ్యలో కేవలం ఒక్క పరదాయే కాకుండా చాలా పరదాలు అడ్డుగా ఉన్నాయి. ఒక పరదా జాతి పరముగా, ఒక పరదా సంపద పరముగా, ఒక పరదా సుగుణాల పరముగా మొ॥ పరదాలు అడ్డుగా ఉన్నాయి. అనగా ప్రజలు కొన్ని సందర్భాలలో తమ జాతిని వదిలి వేయవలసి వస్తుందనే ఆలోచనలతో విశ్వసించరు. మరి కొందరు ధనమును ఎక్కడ ఖర్చు చేయవలసి వస్తుందో అని విశ్వసించరు. మరి కొందరు వారికి ఉన్నటు వంటి చెడు అలవాట్లను ఎక్కడ వదిలి వేసుకోవలసి వస్తుందో అనే భయంతో కూడ విశ్వసించరు. కావున ఈ సూక్తిలో తెలియజేసిన విషయం ఏమిటనగా, ఎప్పటి వరకైతే ప్రజలు ఆయా పరదాలను స్వయముగా తొలిగించుకోరో అప్పటి వరకు వారు నిన్ను విశ్వసించరు. కాని దురదృష్ట కరమైన విషయమేమనగా ఆయా పరదాలు వారికి కనిపించవు. వారి కన్నులకు కనిపించకుండా ఉంటాయి. వారు తమ ఆలోచనల పరంగా ఖుర్ఆన్ కరీంయే చెడ్డది అని భావిస్తుంటారు. పైగా ఒకవేళ అది మంచి గ్రంథమైనచో అది ఎప్పుడో మా హృదయాలను ప్రభావితం చేసి మమ్ములను కూడ విశ్వసించునట్లు చేసేది. ఒక విధముగా చెప్పదలచినచో వారి హృదయాలు త్రుప్పు పట్టిపోయాయి. అందువలన వారికి మంచి వస్తువులు కూడ చెడు వస్తువులుగా కనిపిస్తున్నాయి. చెడు వస్తువులు మంచి వస్తువులుగా కనిపిస్తున్నాయి. అందుకే వారికి విశ్వసించు భాగ్యం లభించడం లేదు. కష్టతరము అవుతుంది. ఈ భావంను తదుపరి సూక్తి " వ జఅల్నా అలా ఖులూ బిహిం అకిన్నతన్ " బలపరుస్తుంది. అనగా వారి హృదయాలలో ఒక పరదా కాదు అనేక పరదాలున్నాయి. (తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 344, ప్రచురణ 2010 ఖాదియాన్).

ఇంకా అతడిట్లు తెలిపెను. ఆర్యా మతమునకు విరుద్ధముగా అనేక పుస్తకములు వ్రాసినారని మిర్జా గారి గురించి ఆర్యులు, హిందువుల నుండి నేను వనియుంటిని. నేను మిర్జా గారి మీద మిస్మరిజం ద్వారా ప్రభావము వేయుదనని సంకల్పించితిని. వారు సమావేశములో కూర్చొనియుండగా వారిపై శ్రద్ధ వేసి వారి అభిమానుల ఎదుట వారికి అవమానము కలిగింతును. నేనొక వివాహము సందర్భమున ఖాదియాన్ వెళ్లినాను. సమావేశము జరుగుచుండెను. ద్వారము వద్ద కూర్చొని నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. వారు (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) కొన్ని ఉపదేశములు చేయుచుండిరి. నేను శ్రద్ధ వేయగా ఎలాంటి ప్రభావము పడలేదు. వారి సంకల్ప శక్తి కొంత గట్టినదని నేను భావించితిని. అందుకే గతము కంటే అధికముగా నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. అయినను వారిపై ఎలాంటి ప్రభావము పడలేదు. వారు అటులనే మాటలలో నిమగ్నవైయుండిరి. వారి సంకలప్పశక్తి ఇంకా గట్టిగా యున్నదని నేను ఆలోచించితిని. కనుక నాకు తెలిసినదంతయును ఉపయోగించి నా సర్వ శక్తిని ఉపయోగించినాను. కాని నేను నా శక్తినంతటిని ఉపయోగించి కూర్చొనగా ఒక పులి నా ముందు కూర్చొని యున్నది, అది నాపై దాడు చేయదలచినట్లు నేను చూచినాను. (ప్రతి సారి ఒక పులి కనిపించేది. కాని చివరి సారి ఆ పులి దాడి చేయదలచినదని కూడ ప్రస్తావన గలదు. ఏది ఏమైనపకప్పటికి అతడిట్లనెను.) నేను భయపడి నా పాదరక్షలు తీసుకొని అక్కడి నుండి పారిపోయినాను. నేను ద్వారము వద్దకు చేరుకోగా ఈ వ్యక్తి ఎవరో చూడగలరని మిర్జా గారు తన అనుచరులతో అనిరి. అందుకే ఒక వ్యక్తి మెట్ల నుండి నా వెనుక క్రిందికి దిగెను. అతడు మస్జిద్ సమీపములో యున్న కూడళిలో నన్ను పట్టుకొనెను. అప్పుడు నేను చాలా భయానికి గురి అయినందున పట్టుకొనువారితో నేనిట్లంటిని. నా మెదడు పని చేయడం లేదు, ఇప్పుడు నన్ను వదిలిపెట్టుము. తర్వాత నేను పూర్తి సంఘటన మిర్జా గారికి వ్రాసి పంపుదును. కనుక అతన్ని వదిలివేయబడెను. తర్వాత అతడు ఈ పూర్తి సంఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వ్రాస నాతో పొరపాటు జరిగినది, నేను మీ స్థాయిని గుర్తించలేకపోయిననానని అనెను. కనుక మీరు నన్ను క్షమించగలరు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మియా అబ్దుల్ అజీజ్ ముఘల్ లాహొర్ వారు ఇట్లు వినిపించేవారు. (వారి వంశీయులైన అనేకులు ఇక్కడ కూడ యున్నారు) మిర్జా గారికి మిస్మరిజం తెలుసు, ఈ విద్యలో వారు నీ కంటే ఎక్కువున్నారని నీవెందుకు భావించలేదని నేను ఆ హిందును అడిగినాను. అతడిట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మిస్మరిజం కొరకు శ్రద్ధ అనవార్యము. ఈ పని పూర్తి నిశ్వబ్దము, మౌనమును కోరును. కాని మిర్జా గారు మాట్లాడుచుండిరి. అందుకే వారి సంకత్పశక్తి పృథ్వీది కాక ఆకాశానిదని నేను గ్రహించినాను. మరో సందర్భమున జాతి అభివృద్ధి కోసం మన బాధ్యతలను ప్రస్తావించుచు, మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ధార్మిక వ్యవహారములలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్థాయిని గూర్చి ఎంత పౌరుషంగా యుండేవారో తెలియజేయుచు ఇలా తెలిపిరి.

జాతి అభివృద్ధి కోసం పాటించవలసిన సూచనలు ఏమిటనగా సిద్ధాంతంలోనైన, వ్యవహారికంలోనైన ప్రతి ఒక్కరు నిజాయితిని అలవర్చుకొనవలెను. కేవలం మసీహ్ మరణంను విశ్వసించి మరియు మాకు ఇదియే సరిపడునని తెల్పుకోవడం సరికాదు. బదులుగా మసీహ్ మరణ వ్యవహారమును దృష్టి యందుంచుకొనుచు మనము దానిని ఎందుకు విశ్వసించాలి అని ఆలోచించుము. మనకు మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు నష్టమేమిటినగా ప్రథమముగా మపీహ్ సజీవ సిద్ధాంతము వలన హజ్రత్ ఈసా అలైహిస్సాలాం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారగుదురు. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి గొప్ప ప్రవక్త మరెవ్వరు లేరు, ఇకపై ఉండరు కూడ. మరియు మసీహ్ సజీవ సిద్ధాంతము స్వీకరించడం వలన ప్రపంచ నలుమూలలను వాస్తవముగా సంస్కరించినటువంటి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మసీహ్ ఆధిక్యతను సంతరించిన వారగుదురు. ఇది ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధం. మసీహ్ ముహమ్మద్ ప్రవక్తసల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారనే ఆలోచనను ఒక్క క్షణం కోసమైన మన హృదయంలో కల్గనీయలేము. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భూమిలో సమాధి కాగా హజ్రత్ ఈసా అలైహిస్సాలాం మాత్రం నాలుగవ ఆకాశంపై సజీవంగా ఉన్నారు అనే నమ్మకం ఇస్లాంను ఎంతగానో కించపర్చినట్లవుతుంది.

మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు రెండవ నష్టం ఏమిటనగా దాని ద్వారా దేవుని ఏకత్వానికి కలంకం ఏర్పడును. ఈ రెండు నష్టాల దృష్ట్యనే మనము మసీహ్ మరణ వ్యవహారంలో శ్రద్ధ కనబర్చుతున్నాము. ఒక వేళ ఈ రెండు నష్టాలు లేనిచో మసీహ్ ఆకాశంలో ఉన్నను, లేదా భూమిలో ఉన్నను మనకు ఎలాంటి సంబంధము యుండేది కాదు. కాని అతని ఆకాశ జీవితం మూలంగా ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవమానం కలుగుతుంది, ఏకేశ్వర ఆరాధనలో మార్పు కలుగుతుంది. ఇట్టి నేపథ్యంలో మనము ఎలా ఆ సిద్ధాంతమును భరించగలము. అంతేగాక మసీహ్, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న గొప్పవారు అనే సిద్ధాంతమును విశ్వసించాలి అనే వాక్కును కూడ వినుటకు మేము సిద్ధంగా లేము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెలిపిరి. ఏప్పుడైనా సాధారణ అహ్మదీయులు మసీహ్ మరణం గూర్చి చర్చించు చున్నప్పుడు, ఆధారాలను ప్రవేశపెడుచున్నప్పుడు వారిలో ఉత్సాహాం కల్పించక పోవడమే గాక, వారు ఈ ఆంశంపై చర్చను జరుపు సందర్భము ఎలా ఉండుననగా సాధారణంగా ముచ్చటిస్తున్నట్లు ఉండడాన్ని మనము చూస్తుంటాము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆంశంపై చర్చజరుపుచున్నప్పుడు వారు ఉద్రేకము వలన కంపించేవారు. మరియు వారి సంభాషణలో ఎంత వైభవం కన్పించేదనగా వారు మసీహ్ సజీవ సిద్ధాంతాన్ని ముక్కలు, ముక్కలు చేయుచుండేవారు. ఆ సందర్భములో వారు పూర్తిగా ప్రకోపానికి లోనయ్యేవారు. అంతేగాక ప్రపంచ అభివృద్ధిలో ఆటంకముగా నున్న ఈ బరువైన రాయిని నేను తీసి దూరంగా విసిరివేయుచున్నాను మరియు ప్రపంచం అంధకారంలో మునిగిపోగా నేను దానిని ఉషోదయంలోనికి తీసుకవెళ్తున్నానన్న ధోరణిని చాలా ఉత్తేజంతో తెల్పేవారు. వారు ఈ ఆంశంపై ఎప్పుడు ఉపన్యసించినను వారి వాక్కులో ఒక ప్రత్యేకమైన ఉత్తేజం కన్పించేది. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంపై మసీహ్ ఆసీనుడై ప్రవక్త గారి గౌరవ, మర్యాదలను ఆక్రమించుకున్నందున మసీహ్ నుండి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంను, గౌరవ మర్యాదలు స్వాదీన పర్చుకుంటున్న దృశ్యంను తలపింపజేసేవారు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలో ఉన్నటువంటి పౌరుషం, కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఇంత పౌరుషం మరియు ఉద్రేకం గల వారి గూర్చి నేటి ఉలమాలు చేస్తున్న ప్రచారం ఏమిటంటే వారు తమకు తాము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ఉన్నతమైన స్థాయిని ప్రకటించుకున్నారు, లేదా అహ్మదియ్యత్‌కు ఉన్నత స్థానాన్ని ఇచ్చారు అని. (నవూజు బిల్లాహ్) వారిపై ఆశ్చర్యం కల్గుతుంది.


ఏప్పుడైనా ఏవరికైనా అల్లాహ్ తాలా ఒక ఉన్నతమైన స్థానం కల్పించినచో దానిని గూర్చి ఇతరులకు ఎలా మార్గదర్శనం కల్పిస్తాడు అనే సంఘటనలను, ఏ విధముగా మార్గదర్శనము చేయును, ఏ విధముగా వారి అంతర్గతమును కూడ వారికి స్పష్టపరచునని తెలిపిరి. ఇది సంఘటన కాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాఖ్యానము. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మానవుడు ఇటువంటి స్థానములో నిలిచినప్పుడు (అనగా అల్లాహ్

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు."**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

తాలా స్వయముగా ఉన్నత స్థాయిలో నిలిపినచో) అల్లాహ్ తాలా తరపున స్వయముగా మార్గదర్శనము లభించుచూ పోవును. అతనికి ఎటువంటి రహస్య వాణి అందుననగా దానిని మనము దైవవాణి అని కూడ అనలేము, అలాగే దైవవాణితో సంబంధము లేని విషయమని కూడ అనలేము. అది అక్షర రూపంలో దైవవాణి కానందున దైవవాణి అనలేము. దైవవాణి కాదని ఎందుకు అనలేమనగా అది ఆచరణాత్మక దైవవాణిగా యుండును. మానవుని హృదయముపై అల్లాహ్ తాలా కాంతి అవతరించి విషయము ఇట్లు గలదని సూచించును. వాస్తవానికి అక్షరాలలో ఈ విషయము తెలపబడదు.

ఇట్లనిరి. కొన్ని సార్లు దీని కంటే కూడ స్పష్టముగా ఏదేని విషయము చెప్పబడినప్పుడు దానిని సత్యస్వప్నము అందురు. (స్పష్టముగా అయినప్పుడు సత్యస్వప్నము కూడ అగును.) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారు. చాలా మంది నా వద్దకు వచ్చినప్పుడు వారిలో నుండి కిరణాలు వెలువడినట్లు నాకు తెలియును. తద్వారా వారిలో ఈ ఈ లోపములు లేదా విశిష్టతలు యున్నట్లు నాకు తెలియును. కాని వారికి ఆయా లోపము తెలుపే అనుమతి యుండదు. .... అల్లాహ్ తాలా తన పద్ధతి ప్రకారము మానవుడు తనకు తాను తన స్వభావమును బహిర్గతపర్చునంత వరకు అతన్ని అల్లాహ్ తాలా నేరస్తునిగా నిర్ణయించడు. కనుక ఈ పద్ధతి ప్రకారము సందేశహరులు వారి రూపుల పద్ధతి కూడ ఇటులనే యుండును. ఒక వ్యక్తి తన లోపమును స్వయముగా బహిర్గత పర్చునంత వరకు వారు అతని అంతర్గత లోపమును ఎవరితో ప్రస్తావించరు.

(అల్‌ఫజల్ 9 మార్చి 1938 పుట 3 నం.55 సంపుటి 26)

అల్లాహ్ తాలా తన ప్రియుల సత్యమును ప్రత్యక్షపరచుటకు ఎటుల ఇతరులకు కూడ సంకేతము చూపునో అను విషయము గురించి అహ్మదియేతరునితో స్భంభవించిన ఒక సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. "ఇతరులకు కూడ కనిపించే కిరణాలు ఒక మానవుని శరీరము నుండి ఎలా వెలువడుననే ఆలోచన ఈ సంకేతమును బాహ్యముగా భావించడం వలన మాత్రమే ఏర్పడును. ఇది సత్యస్వప్న సంఘటన అని వారు భావించినచో ఇటువంటి అనుమానములు వారి హృదయములో కలిగేవి కావు. మూసా కాలము అటుంచితే ఈ కాలములో కూడ అల్లాహ్ తాలా పలు సంకేతములను చూపినట్లు మనము చూచుచున్నాము. వీటిలో సత్యస్వప్న చూపు కలిగినవారికి అల్లాహ్ తాలా కాంతులను బాహ్య రూపములో చూపెను. తద్వారా దాని ఆధ్యాత్మిక స్థితితో ఆనందము పొందిరి. క్రీ.శ.1974లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్ పర్యటించినప్పుడు అక్కడ ఒక సమావేశములో వారు ఉపన్యాసము చేసిరి. ఒక అహ్మదియేతర మిత్రులు షేఖ్ రహ్మతుల్లాహ్ న్యాయవాది గారు కూడ ఈ వేడుకలో ఉపస్థితులైయుండిరి. వారిట్లు తెలిపిరి. ఉపన్యాసము జరుగుచుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తల నుండి ఒక కాంతి స్థంబము వెలువడి ఆకాశము వైపు వెళ్ళుచున్నట్లు నేను చూచితిని. అప్పుడు నా వెంట మరో మిత్రులు కూడ కూర్చొని యుండిరి. అదేమిటో చూడగలరని నేను వారితో అన్నాను. వారు చూచి అనగా ఆ రెండవ మిత్రుడు కూడ ఇది హజ్రత్ గారి తల నుండి వెలువడి ఆకాశానికి చేరుకున్న కాంతి స్థంబమని అనిరి. ఈ దృశ్యము షేఖ్ రహ్మతుల్లాహ్ గారిపై ఎంత ప్రభావము చూపెననగా వారు అదే రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసిరి."

(తఫ్సీరె కబీర్ సంపుటి 7 పుట 120,121)

ఇవి ఎటువంటి సంకేతములనగా వీటిని చూచి ప్రజలు విశ్వాసమును పొందినారు. నేను గత ఒక జుమా కంటే ముందు ఖుత్బాలో పలు తాజా సంఘటనలను కూడ ప్రస్తావించిన విధముగా ఇవే కాక ఇతర సంకేతములను విభిన్న స్థితులలో అల్లాహ్ తాలా ఇప్పటికి ప్రజలపై బహిర్గతపరచుచున్నాడు.


హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశపు ఒక సంఘటనను తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. నాకింకా గుర్తున్నది. నా సోదరి దగ్గరకు జిన్నాతులు వచ్చుచున్నారని ఒక మిత్రుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి వ్రాసిరి. (సాధారణముగా జిన్నాతులు ఆవహించుకుంటాయను ఆలోచన మన దగ్గర, అరబ్బులలో కూడ గలదు. ఆ జిన్నాతులను తొలగించుటకు ఎవరిని జిన్నాతులు ఆవహించునో వారిని తీవ్రముగా హింసించడం జరుగును. కొందరు జిన్నాతులను తీయడానికి జిన్నాతులు ఆవహించిన వ్యక్తిని చంపెదరు కూడ. ఏది ఏమైనప్పటికి ఎవరో ఒకరు నా సోదరి వద్దకు జిన్నాతులు వచ్చుచున్నాయని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్రాసిరి.) వారింకా ఇట్లనిరి. వారిని (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను) విశ్వసించుటకు సిద్ధముగా యున్నాము. హజ్రత్ గారు వారికిట్లు ఉత్తరము వ్రాసిరి. మీరు ఆ జిన్నాతులకు ఈ సందేశము అందించగలరు. మీరు ఒక స్త్రీని ఎందుకు ఇబ్బంది పెట్టుచున్నారు ? ఇబ్బంది పెట్టదలచినచో వెళ్లి మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ లేదా మౌల్వీ సనావుల్లాహ్ అమృత్సరీ గారిని ఇబ్బంది పెట్టండి. ఒక నిరుపేద స్త్రీని ఇబ్బంది పెట్టడంతో లాభమేమిటి ? హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా ఇట్లనిరి. సాధారణముగా ప్రజలు విశ్వసించే జిన్నాతులు ఏమి యుండవు. అసలు జిన్నాతులు ఏమి యుండవను విషయమును ఆంగ్ల బోధన ప్రకారము నమ్మే వారు నిస్సందేహముగా యండవచ్చును. తన వివేకము ఏమంటున్నాదను విషయము ఒక విశ్వాసి ముందట యుండదు. పవిత్ర ఖుర్‌ఆన్ ఏమంటున్నాదను విషయము అతని ముందుండును. (విశ్వాసి ఈ విధముగా ఆలోచించవలెను) జిన్నాతుల భావమును సాధారణ ప్రజలు కలిగించినట్లు జిన్నాతులు వుంటాయని పవిత్ర ఖుర్‌ఆన్ తెలిపినచో మేము విశ్వసించుతుము, బలపరచుదుము. కాని మానవులు తప్ప జిన్నాతులు ఏమియును యుండవను విషయము పవిత్ర ఖుర్‌ఆన్ చెప్పినచో మనము నమ్మవలసియుండును. (తఫ్సీరె కబీర్ సంపుటి 7 పుట 363)

సంక్షిప్తమేమనగా విశ్వాసి ప్రతి స్థితిలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను నమ్మవలసి యుండును.

"అల్లాహ్ తాలా తన ప్రియుల గౌరవము, మర్యాదను రక్షించుటకు సన్యాసులు, పిచ్చివారిపై కూడ ఎలా ప్రభావము చూపునను విషయము తెలుపు ఒక సంఘటన (గతములో కూడ అనేక సార్లు వినియున్నాము) హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. దీనిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయాన వినిపించేవారు. ఒక సారి వారు లాహోర్ వెళ్లిరి. షాహిద్ రహ్‌లో ఒక సన్యాసి యున్నాడు, అతని దగ్గరికి పోవలెనని కొందరు మిత్రులు అభిప్రాయపడిరి. కాని ఇతర కొందరు మిత్రులు అతడు అతి బూతు మాటలు మాట్లాడును కనుక పోకూడదని అభిప్రాయపడిరి. కాని పోవలెనని అభిప్రాయపడిన వారు అతనికి దైవవాణి అందుచున్నది, కనుక అతడేమంటాడో చూచుటకు వెళ్లి చూడవలెనని అనిరి. (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణీలను పరిశీలించుటకు అతని వద్దకు పోవలెనను ఒక్కటే మార్గము వారికి కనిపించినది.) స్వయాన వారు కూడ నిరాకరించుచుండిరి. కాని మిత్రులు బలవంతము చేసి ఒకసారి తీసుకెళ్లిరి. వారిట్లు తెలిపిరి. మేము అక్కడికి చేరుకోగానే ఆ వ్యక్తి దూషించుచు హఠాత్తుగా మౌనము దాల్చెను. అతని వద్ద ఒక ఖర్బూజ యుండెను. అతను దానిని తీసి నాకందించి ఇది మీకు అంకితమని అనెను. చూసేవారు కొందరు బాహ్యమును చూచెదరు. ఇది చూసి వారింకా అతని అభిమానులైరి. అతను పిచ్చివాడని వారనిరి. కొన్ని సార్లు వివేకులకు కనిపించని విషయములు పిచ్చివారికి కూడ కనిపంచును. అతడు ప్రపంచము నుండి పూర్తిగా దూరమైనందన కొన్ని సార్లు అతనికి పరోక్ష విషయములు కనిపించును."

(అల్‌ఫజల్ 28 జూలై 1938 పుట 4 సంపుటి 26 నం. 171)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంకేతములు, చిహ్నముల పట్ల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. వీటిలోని పలు






EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 10 AUG 2023 Issue No. 32.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

విషయములను ప్రవేశపెట్టెదను. పిచ్చి కుక్క కరిచినందున మతిస్థిమితం కోల్పోయిన రోగికి స్వస్థత కలిగిన ప్రఖ్యాత సంఘటన గలదు. దానిని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు ప్రస్తావించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇటువంటి సంఘటనలు భద్రముగా లేవు. అందుకే అధికముగా ఇటువంటి సంఘటనలు లభించవు. లేనిచో ఇటువంటి వందలాది, వేలాది సంఘటనలు వారి జీవితములో లభించునని నేను భావించుచున్నాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో బలముగా నున్న నాస్తికమును రద్దు చేయుటకు ఆకాశ సంకేతములు అతిగా అవసరముండెను. మనము రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సంకేతములను ఊహించుకొనే విధముగా అల్లాహ్ తాలా ఇటువంటి అనేక సంకేతములను ప్రదర్శించినాడు. ఉదా॥ అబ్దుల్ కరీమ్ అనే ఒక వ్యక్తి సంఘటనను నేను ప్రస్తావింతును. వారు ఖాదియాన్ పాఠశాలలో చదివేవారు. అనుకోకుండా వారిని పిచ్చి కుక్క కరిచెను. అందువలన చికిత్స కొరకు వారిని కసోలి పంపబడెను. బాహ్యముగా చికిత్స చాలా విజయవంతమైనది. కాని తిరిగి వచ్చిన కొన్ని రోజుల తర్వాత వారికి వ్యాధి తిరగబడెను. కనుక ఏదేని చికిత్స చెప్పగలరని కసోలికి టెలిగ్రామ్ పంపబడెను. అనగా విచారము అబ్దుల్ కరీమ్‌కు ఇప్పుడు ఎలాంటి చికిత్స లేదని సమాధానము వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వారి వ్యాధి గురించి సమాచారము అందించనైనది. సంస్థ అప్పుడే ప్రారంభమయ్యెను. (అప్పుడప్పుడే ప్రారంభమయ్యెను. అహ్మదియ్య సంస్థ ప్రారంభ కాలమది) వీరు సుదూర ప్రాంతమైన దక్షిణ హైద్రాబాద్‌లోని ఒక గ్రామము నుండి విద్యాభ్యాసం కొరకు వచ్చియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చాలా సానుభూతి కలిగినది. వారి స్వస్థత కొరకు వారు ప్రత్యేక దుఆ చేసిరి. వారింత దూరము వచ్చినారు. ఈ విధముగా వారు మృతి చెందుటను జీర్ణించుకోలేక పోతున్నానని అనిరి. మరో చోట వారిట్లు కూడ అనిరి. అతని తల్లి ఎంతో ఉత్సాహము, ఆశభావముతో ధార్మిక విద్యాభ్యాసం కొరకు ఇంత సుదూర ప్రాంతము నుండి పంపినది. అందుకే అతని కొరకు దుఆ చేయవలెనని నాలో ఒక బాధాతప్త కోరిక కలిగినది. ఏది ఏమైనప్పటికి ఈ దుఆ తర్వాత అల్లాహ్ తాలా వారికి స్వస్థత కలిగించెను. వాస్తవానికి మానవుడు పుట్టినప్పటి నుండి (ఇప్పటి వైద్య నివేదిక ఇట్లనును) ఇటువంటి రోగికి ఎన్నడు స్వస్థత కలుగలేదు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నాకు సన్నిహితులైన ఒక వైద్యులున్నారు. వారిప్పటికి వైద్యము చేయుచున్నారు. వారు తమ విద్యార్థి దశ సంఘటన ఇట్లు వినిపించిరి. ఒక సారి దైవ ఉనికి గురించి ఇతర విద్యార్థితో మాట్లాడుచుండిరి. దేవుడు యున్నాడు, ఈ విధముగా దుఆలను వినును, ఇటుల చికిత్స జరిగినదని ఈ సంఘటనను సాక్ష్యముగా ప్రవేశపెట్టిరి. దేవుని ఉనికిని విశ్వసించని ఆ ఎదుటి విద్యార్థి ఇటువంటి రోగులు బ్రతక గలరు, ఇదేదో అసంభవ విషయము కాదని అనెను. అనుకోకుండా అదే రోజు కళాశాలలో ఒక ప్రొఫెసర్ ఉపన్యాసము "కుక్క కరిచిన వ్యక్తి" అను శీర్షికపై యుండెను. అనగా కుక్క కరిచిన వ్యక్తి స్థితి ఎట్లుండును. ప్రొఫెసర్ ఉపన్యాసము కొరకు నిలబడి అతడు ఈ వ్యాధికి వ్యాధి తిరగబడక ముందే చికిత్స చేయవలెను, అతి త్వరగా ఇటు వైపు దృష్టి సారించాలనే అంశమును గట్టిగా చెప్పడం మొదలు పెట్టెను. నేను ఈ విషయమును స్పష్టము చేయుటకు వ్యాధి తిరగబడిన తర్వాత రోగికి స్వస్థత కలుగవచ్చునని కొందరంటున్నారని అడిగితిని. అందుకు ప్రొఫెసర్ కసురుకొని ఇది ఎన్నటికి సాధ్యము కాదని అనెను. ఇటుల అనేవాడు అవివేకి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. సారాంశమేమనగా ఈ వ్యాధికి చికిత్స లేదు, ఎన్నడు చేయబడలేదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆతో మియా అబ్దుల్ కరీంకు అల్లాహ్ తాలా స్వస్థత కలిగించెను. అల్లాహ్ కృపానుసారము వారిప్పటి వరకు సజీవముగా యున్నారు. (మీరు ఇది ప్రస్తావించుచున్నదు) ఈ ప్రకృతి చట్టము పైన ఒక అధికారి అయిన ఉనికి గలదని, అతని హస్తములో స్వస్థత శక్తి గలదని నిరూపితమైనది.

(హస్తీ బారీ తాలా–అన్వారుల్ ఉలూమ్ సంపుటి 6 పుట 328,329)

మరో సంఘటనను వారిట్లు ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు అమెరికా నుండి ఇద్దరు పురుషులు ఒక స్త్రీ వచ్చిరి. ఒక వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి ప్రకటన గురించి సంభాషించెను. సంభాషణ మధ్యలో హజ్రత్ మసీహ్ నాస్రీ అలైహిస్సలాం ప్రస్తావన వచ్చెను. వారు దేవుడని ఆ వ్యక్తి అనెను. వారు దేవుడనుటకు మీ దగ్గర ఏ నిదర్శనము గలదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. వారు మహిమలు చూపిరని అతడనెను. మహిమలు మేము కూడ చూపెడుతున్నామని వారనిరి. నాకేదైనా మహిమ చూపగలరని అతడనెను. నీవు స్వయముగా నా మహిమ అని వారనిరి. (అనగా ప్రశ్నించిన ఆ అమెరికా వాసిని నీవు నా మహిమ అని అనిరి.) ఇది విని అతడు ఆశ్చర్యపడెను. నేనెలా మహిమ అని అతడనెను. వారిట్లనిరి. ఖాదియాన్ ఒక చిన్న, ఎవరికి తెలియని గ్రామము. అతి సాధారణ ఆహార వస్తువులు కూయిక్కడ లభించేవి కావు. తుదకు ఒక్క రూపాయి పిండి కూడ లభించేది కాదు. ఎవరికైనా అవసరమున్నచో గోధుమలు తీసుకొని పట్టించుకొనేవారు. నేను నీ పేరును ప్రపంచములో గొప్ప స్థాయికి చేర్చుదును, ప్రపంచములో నీవు ఖ్యాతి చెందేలా చేయుదునని అల్లాహ్ తాలా ఆ కాలములో నాకు తెలిపెను. నలు వైపుల నుండి ప్రజలు నీ వద్దకు వత్తురు. వారి సౌకర్యము, వసతికి చెందిన సామాగ్రి కూడ ఇక్కడికే వచ్చును. యాతూన మిన్ కుల్లి వజ్జిన్ అమీఖ్ అన్ని రకాల ప్రజలు, ప్రతి దేశ ప్రజలు నీ వద్దకు వత్తురు. యాతీక మిన్ కుల్లి వజ్జిన్ అమీఖ్ ఎంత అధికముగా వత్తురనగా వారు వచ్చిన రహదారులు గుంతలమయమగును. (గుంతలు పడును) దారులు ఎంత గుంతలమయమైనవో ఇప్పుడు చూడుము. బటాలా నుండి ఖాదియాన్‌కు వచ్చే రహదారిలో గత సంవత్సరమే ప్రభుత్వము రెండు వేల రూపాయల మట్టి పోయించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనితో ఇట్లనిరి. నీవు అమెరికా నుండి నా వద్దకు వచ్చినావు. నీకు నాతో ఏ సంబంధముండెను. నేను ప్రకటన చేయనంత వరకు నేనెవరికి తెలుసు. కాని నేడు నీవు అంత దూరము నుండి నడిచి వచ్చినావు. ఇదే నా సత్యమునకు నిదర్శనము. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నాకింకా మంచిగా గుర్తున్నది. ఈ సంభాషణ జరుగుచున్నప్పుడు, మీరు ఏదేని ఒక మీ మహిమ చూపగలరని ఆ వ్యక్తి అన్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీనికి ఏ సమాధానమిత్తురని అందరు ఆశ్చర్యపడిరి. మహిమలు ఏ విధముగా బహిర్గతమగునో తెలుపుటకు మహిమల గురించి వారొక ఉపన్యాసము చేయుదురని అందరు భావించిరి. కాని అతడు తన మాటను ముగించగా, అంగ్లము నుండి ఉర్దూలో అనువాదము చేసి వారికి వినపించగానే వెంటనే ఇదే సమాధానమిచ్చిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఇది ఒక చిన్న విషయముగా యుండెను. కాని ప్రతి వ్యక్తి వివేకము ఇంత వరకు చేరలేదు. ఇప్పటికి వివేకముతో ఆలోచించిన వ్యక్తి ఇదేమైనా మహిమా అని అనును. కనులు తెరిచియున్నవారు, వివేకము, తెలివి గల వారు ఇది గొప్ప మహిమ అని భావింతురు. సత్యమును స్వీకరించువాని కొరకు ఇదే సరిపోవును. నా సత్యములో లక్షలాది సంకేతములు చూపబడినవని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. కాని లెక్కించలేనన్ని సంకేతములు చూపబడినవని నేనందును. మిర్జా గారి దైవవాణీలు కూడ ఇన్ని లేవని కొందరు అవివేకులందురు. కనుక సంకేతములు ఇన్ని ఎట్లగును ? కాని ఒక్క దైవవాణితో కూడ లక్షలాది సంకేతములు బహిర్గతము కావచ్చునని వివేకవంతులు, తెలివిగలవారు అర్థము చేసుకోగలరు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz